


www.vibharenews.com

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 09 మే 2021 సంపుటి : 02 సంచిక : 299 పేజీలు : 4 వెల : రూ 3-00


## వ్యాక్సిన్ కోసం ఎగబడుతున్నజనం

కడప కడపజిల్లా బద్వేల్ పట్టణంలోని ఆరోగ్య ఉపకేంద్ర వద్ద కోవ్యాక్సిన్ కోరకు జనాలు బారులు తీరారు. వ్యాక్సిన్ కొరత వల్ల గత వారం రోజులుగా పట్టణంలో వ్యాక్సిన్ ను వైద్య సిబ్బంది వేయక పోవడంతో ఈరోజు వ్యాక్సిన్ కోసం జనం ఎగ పడుతున్నారు.ప్రస్తుతం బద్వేల్ పట్టణంలో వెయ్యికిపైగా కరోనా పాజిటివ్ కేసులు ఉండటంతో జనాలు భయభ్రాంతులకు గురవుతున్నారు.తమకు వ్యాక్సిన్ దక్కదేమో అన్న ఆతృతతో సోషల్ డిస్టెన్స్ పాటించకుండా ప్రజలు ఎగబడుతున్నారు.వ్యాక్సిన్ వేయించుకుంటే కరోనా రాదు అన్న మాట దేవుడెరుగు ప్రస్తుతం క్యూలైన్లో కరోనా సోకుతుందేమోనన్న భయం జనాలలో కనిపించడం లేదు.

# అవసరమైతేనే నిందితులను అరెస్ట్ చేయండి: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: కరోనా వేళ సుప్రీంకోర్టు శనివారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏడేళ్లలోపు జైలు శిక్ష పడే నేరాల విషయంలో నిందితులను అవసరమైతేనే అరెస్ట్ చేయాలని స్పష్టం చేసింది. ఖైదీలందరికీ సరైన వైద్య సదుపాయాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించింది. కరోనా బారిన పడే అవకాశం ఎక్కువగా ఉన్న ఖైదీలను గుర్తించి, వెంటనే రిలీజ్ చేసేలా చూడాలని రా(ష్టాలు, యూటీలు ఏర్పాటు చేసిన అత్యున్నత కమిటీలకు చెప్పింది. కరోనా సెకండ్ వేవ్ కారణంగా జైళ్లలో రద్దీని తగ్గించే ఉద్దేశంతో అత్యున్నత న్యాయస్థానం ఈ ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.ఇప్పటికే పెరోల్‌పై ఉన్న వాళ్లకు మరో 90 రోజులు పొడిగించాలనీ ఆదేశించింది. గతేడాది మార్చి 23న కరోనా నేపథ్యంలోనే తాత్కాలిక బెయిలు ఖైదీలు, పెరోల్‌పై ఉన్న వాళ్లను, ఏడేళ్ల కంటే తక్కువ శిక్ష పడే నేరాల్లో విచారణ ఎదుర్కొంటున్న ఖైదీలను రిలీజ్ చేసే అంశాన్ని పరిశీలించడానికి కమిటీలను ఏర్పాటు చేయాలని రా(ష్టాలు, యూటీలను కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.జైళ్లలో కరోనా వ్యాప్తిని అదుపులో ఉంచడానికి తరచూ ఖైదీలు, జైలు అధికారులకు టెస్టులు నిర్వహించాలని కూడా సుప్రీంకోర్టు చెప్పింది. ఖైదీలకు వైరస్ సోకకుండా అన్ని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా జైళ్లలో 4 లక్షలకుపైగా ఖైదీలు ఉన్నారు. కొన్ని జైళ్లలో సామర్థ్యానికి మించి ఉన్నట్లు కూడా కోర్టు చెప్పింది.

# కడప జిల్లాలో ఘోర ప్రమాదం

క్వారీలో జిలిటెన్ స్టిక్స్ తరలిస్తుండగా పేలుడు
పేలుడు ధాటికి పదిమంది అక్కడిక్కడే మృతి
తునాతునకలైన వాహనం..చెల్లాచెదురైన మృతదేహాలు
తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం జగన్..విపక్షనేత చంద్రబాబు





కడప,మే8(): కడప జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. తీరని విషాదం నింపింది. పదిమంది కూలీల కటుంబాలు అనాథయ్యాయి. కలసపాడు మండలంలో మామిళ్లప్లలె గ్రామ శివారులో ముగ్గురాళ్ల గనిలో పేలుడు సంభవించింది. ముగ్గురాళ్ల గనిలో 10 మంది కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా.. పలువురికి తీవ్రగాయాలైనట్లు సమాచారం. ముగ్గురాళ్లను తొలగించడానికి పేలుడు పదార్థాలను వినియోగిం చడంలో భాగంగా వాటిని తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ముగ్గురాయి గనుల్లో జిలెటిన్‌స్టిక్స్ పేల్చడంతో పదిమంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ముగ్గురాయి గనుల్లో బ్లాస్టింగ్ కోసం వాహనంలో జిలెటిన్‌స్టిక్స్ తరలించారు. అన్‌లోడ్ చేస్తుండగా ఒక్కసారిగా పేలుడు జరిగింది. పేలుడు ధాటికి వాహనం పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలిని ఎస్పీ అన్బురాజన్, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పరిశీలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పేలుడు తీవ్రతకు కిలోమీటర్ పరిధిలో మృతదేహాలు చెల్లాచెదురై పడిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు గాయపడ్డవారిని స్థానిక హాస్పిటల్ తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో కడపలోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి ట్రీట్ మెంట్ అందిస్తున్నట్లు తెలిపారు పోలీసులు. విషయం తెలిసిన మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనపై సీఎం జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పేలుడు ఘటన జరగటానికి గల కారణాలను జగన్ ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు జగన్ మోహన్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ఘటనపై టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీఎం సొంత జిల్లాలో ఇలాంటి పరిస్థితి నెలకొనడం బాధాకరమని వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలో జరిగిన ఎల్జీ బాధితులకు నష్టపరిహారం అందినట్లుగానే.. క్వారీలో మృతి చెందినవారికి కూడా అందించాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఘటనపై తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కరోనా ఉధృతిలో మైనింగ్‌కు అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. మృతుల కుటుంబాలకు ఎల్జీ పాలిమర్స్ మాదిరిగానే నష్టపరిహారం ప్రకటించాలని డిమాండు చేశారు. ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందజేయాలన్నారు. వివిధ పరిశ్రమలు, గనుల్లో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అచ్చెన్నాయుడు తెలిపారు.

## ఈ వార్త హృదయాన్ని కలచివేసింది: పవన్



అమరావతి: కడప జిల్లాలోని మామిళ్లపల్లె శివారులో ముగ్గురాయి క్వారీలో జరిగిన పేలుడులో 10 మంది దుర్మరణం చెందిన విషయం విదితమే. ఈ ఘటనపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర ది(గ్భాంతి వ్యక్తం చేశారు. ఈఘటన విషాదకరమన్నారు. జిలిటెన్ స్టిక్స్ పేలి 10 మంది మృత్యువాత పడ్డారనే వార్త హృదయాన్ని కలచివేసిందన్నారు. ఈ విషాదకర ఘటనలో చనిపోయినవారిని గుర్తించలేని పరిస్థితి ఉందని చెప్పారు. ప్రమాద తీవ్రత ఏ స్థాయిలో ఉందో తెలుస్తోందన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం తక్షణమే మృతుల కుటుంబాలకు న్యాయబద్ధమైన పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. గని యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కడప : జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. కలసపాడు మండలంలో మామిళ్లపల్లె గ్రామ శివారులో ముగ్గురాళ్ల గనిలో పేలుడు సంభవించింది. ముగ్గు రాళ్ల గనిలో ఉన్న 10 మంది కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా.. పలువురికి తీవ్రగాయాలైనట్లు సమాచారం. ముగ్గురాళ్లను తొలగించడానికి పేలుడు పదార్థాలను వినియోగించడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సివుంది.

# కరోనా కన్నా వారికి భయంకరమైన లక్షణాలు: కొడాలి నాని



అమరావతి: కరోనా కట్టడికై ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు చేపడుతోందని మంత్రి కొడాలి నాని అన్నారు. ఏపీలో ఒక్క రోజులో 6 లక్షల మందికి టీకాలు వేశామని, మరిన్ని వ్యాక్సిన్లు కావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే కేంద్రానికి రెండు సార్లు లేఖ రాశారన్నారు. అయినప్పటికీ, చంద్రబాబు, రామోజీరావు, ఏబీఎన్ రాధాకృష్ణ, టీవీ5 నాయుడులకు ఇవేమీ కనిపించవని, అసత్య ప్రచారాలు చేయడమే వారి పని అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనా కన్నా భయంకరమైన లక్షణాలతో నలుగురు వ్యక్తులు ఉన్నారంటూ ఫైర్ అయ్యారు.ఈ మేరకు శనివారం మీడియాతో మాట్లాడిన కొడాలి నాని.. “రోజుకు 10 లక్షల మందికి వ్యాక్సిన్ వేసేందుకు సిద్ధంగా ఉన్నాం. రూ.1600 కోట్లను ఎక్కడి పంపించాలో చెప్పండి.. ఇచ్చేందుకు సిద్ధం. ప్రభుత్వంపై జూమ్ యాప్‌లో చంద్రబాబు విషప్రచారం చేస్తున్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న చంద్రబాబుపై కేసు పెట్టాలి. ఎవరు చనిపోయినా కరోనాతోనే చనిపోయారని బాబు విష ప్రచారం చేస్తున్నారు. కర్నూలులో ఎన్440కే వైరస్ ఉందని చంద్రబాబు విష ప్రచారం చేస్తున్నారు. రా(ష్టాన్ని సర్వనాశనం చేసేందుకు సీబీఎన్ 420 అనేది నారావారిపల్లెలో పుట్టింది. చంద్రబాబుకు పిచ్చి పరాకాష్టకు చేరుకుందివవ అని చంద్రబాబు తీరును విమర్శించారు.కరోనా విజృంభణకు చంద్రబాబు, ఎల్లోమీడియానే కారణమన్న కొడాలి నాని.. రాష్ట్రంలో ఎన్నికలు పెట్టి కరోనా ఉధృతి కారణమయ్యారంటూ మండిపడ్డారు. “కరోనా చికిత్సకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. సమర్థవంతమైన చర్యలు తీసుకుంటోంది. తప్పుడు ప్రచారం చేస్తున్నవారిని కేసులు పెట్టి జైల్లో ఉంచాలివవ అని వ్యాఖ్యానించారు.

## విత్తనాలను 40 శాతం రాయితీతో ఇస్తాం : కన్నబాబు

అమరావతి : ఈ నెల 17 నుంచి రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలను అందిస్తామని వ్యవసాయ మంత్రి కురసాల కన్నబాబు ప్రకటించారు. పదో తేదీ నుంచి రైతులు రిజి(స్టేషన్ చేసుకోవచ్చని సూచించారు. మంత్రి కన్నబాబు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో సమీ సమావేశాన్ని నిర్వహించారు. వేరు శనగ విత్తనాలను రైతులకు సబ్సిడీపై పంపిణీ చేస్తామని, సీఎం ఆదేశాలకు అనుగుణంగానే విత్తనాల పంపిణీకి ప్రణాళికలు పూర్తి చేశామన్నారు. రైతుల నుంచే విత్తనాలు తీసుకొని ప్రాసెసింగ్ చేసి, మళ్లీ రైతులకే అందిస్తున్నామని తెలిపారు.గతేడాది విత్తనాల పంపిణీని గ్రామ స్థాయి నుంచి ప్రారంభించామని, ఈ ఏడాది మరింత సమర్థవంతంగా విత్తనాల పంపిణీని చేస్తామని తెలిపారు. విత్తనాల కోసం రైతులు రోడ్డెక్కి గంటల తరబడి ఎండలో నిలబడే పరిస్థితి గతంలో ఉండేదని, సీఎం జగన్ ఆలోచనలతో రైతులకు ఇబ్బంది లేకుండా గ్రామాల్లోనే పంపిణీ చేస్తున్నామని ఆయన ప్రకటించారు. సుమారు 4 లక్షల 50 వేల క్వింటాళ్ల వేరు శనగ విత్తనాలను పంపినీ చేస్తామని, 40 శాతం రాయితీతో రైతులకు విత్తనాలు ఇస్తామని కన్నబాబు ప్రకటించారు.



# మరో 4 రాష్ట్రాల సీఎంలకు మోదీ ఫోన్



దిల్లీ: దేశంలో కరోనా విలయం కొనసాగుతున్న వేళ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేడు నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడారు. మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ సీఎంలు ఉద్ధవ్ ఠాక్రే, ఎంకే స్టాలిన్, శివరాజ్ సింగ్ చౌహాన్, జైరామ్ ఠాకూర్‌లకు వేర్వేరుగా ఫోన్ చేసిన ప్రధాని.. ఆయా రాష్ట్రాల్లో కొవిడ్ పరిస్థితుల గురించి చర్చించారు.మధ్యప్రదేశ్‌లో కరోనా కేసులు, తగ్గుతున్న పాజిటివిటీ రేటు గురించి ప్రధానికి వివరించినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చౌహాన్ మోదీతో ఫోన్ సంభాషణ అనంతరం ట్విటర్‌లో వెల్లడించారు. ”కరోనా వ్యాప్తి నియంత్రణకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన చర్యలపై ప్రధాని సంతృప్తి వ్యక్తం చేశారు. వైరస్ కట్టడికి కేంద్రం నుంచి అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు” అని ఆయన ట్వీట్ చేశారు. ప్రధానితో ఫోన్‌లో మాట్లాడినట్లు హిమాచల్ సీఎం జైరామ్ ఠాకూర్ కూడా ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇక మహారాష్టకు మరింత ఆక్సిజన్ సరఫరా చేయాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఠాక్రే ప్రధానిని కోరారు.మహారాష్ట్రలో కరోనా ఉధృతి కొనసాగుతూనే ఉంది. అక్కడ శుక్రవారం 54వేల కొత్త కేసులు నమోదవ్వగా.. 898 మంది మృత్యుఒడికి చేరుకున్నారు. ఇక మధ్యప్రదేశ్‌లో నిన్న 11,708, హిమాచల్‌ప్రదేశ్‌లో 4,177 కొత్త కేసులు వెలుగుచూశాయి. తమిళనాడులోనూ వైరస్ విజృంభణ ఎక్కువగానే ఉంది. రాష్ట్రంలో తాజాగా 26వేల పైచిలుకు రోజువారీ కేసులు బయటపడ్డాయి. కరోనా వ్యాప్తి కట్టకి కోసం నూతనంగా ఏర్పాటైన స్టాలిన్ ప్రభుత్వం రెండు వారాల సంపూర్ణ లాక్‌డౌన్ విధించింది.గత మూడు రోజులుగా ప్రధాని పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి కొవిడ్ పరిస్థితిపై ఆరా తీస్తోన్న విషయం తెలిసిందే.

# ఆక్సిజన్ కోసం ఏపీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

సీఎం వైఎస్ జగన్ ఆదేశాలతో స్టీల్ ప్లాంట్, నేవీతో అధికారుల చర్చలు



విజయవాడ: ఆక్సిజన్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో స్టీల్ ప్లాంట్, నేవీతో అధికారులు చర్చలు జరిపారు. ఏపీ ప్రభుత్వం తరఫున ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు భేటీ అయ్యారు. అన్ని ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో ఆక్సిజన్ ప్లాంట్ల నిర్వహణను తుర్పు నావికాదళం చేపట్టనుంది. ఆక్సిజన్ ప్లాంట్ లీకేజీలు, స్థితిగతులు, జాగ్రత్తలతో నిర్వహణకు తూర్పు నావికాదళం ముందుకొచ్చింది.అత్యవసరంగా నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. ఎక్కడ అవసరమైతే అక్కడికి విమానాల్లో తరలించేందుకు ఏర్పాట్లు చేయనుంది. ఆక్సిజన్ ప్లాంట్లలోని సాంకేతిక లోపాలను సవరించేందుకు నేవీ సాయపడనుంది. సింగపూర్, థాయ్ లాండ్, మలేషియా నుండి ఏపీకి ఆక్సిజన్ తో కూడిన 25 క్రయోజనిక్ కంటైనర్స్ తరలించేందుకు నేవీ అంగీకారం తెలిపింది. ఐఎన్ఎస్ కళింగ్ ఆస్పత్రిలో 60 బెడ్లు కోవిడ్‌కి కేటాయించేందుకు అంగీకరించింది.కంచరపాలెంలో 150 పడకల ఆస్పత్రికి మౌలిక సదుపాయాల కల్పనకు నేవీ అంగీకారం తెలిపింది. వైద్యులు, పారామెడికల్ సిబ్బందిని ప్రభుత్వం సమకూర్చనుంది. గురజాడ కళాక్షేత్రంలో కోవిడ్ చికిత్స కోసం ఆక్సిజన్‌తో కూడిన 50 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు విశాఖ స్టీల్ ప్లాంట్ అంగీకారం తెలిపింది. వీటికి అదనంగా మరో 150 పడకలు ఏర్పాటు చేయనున్నారు. మే 15 నాటికి అందుబాటులోకి వస్తాయని స్టీల్ ప్లాంట్ సీఎండీ వెల్లడించారు. మే 30 నాటికి 250 పడకలు, జూన్ నాటికి 600 పడకలు అందుబాటులోకి తీసుకురానున్నట్టు స్టీల్ ప్లాంట్ అధికారులు తెలిపారు. అందుకు తగిన విధంగా వైద్యులను, మెడికల్ సిబ్బందిని అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలని జిల్లా యంత్రాంగాన్ని స్టీల్ ప్లాంట్ అధికారులు కోరారు.

# సంపాదకీయం

ఆదివారం 09 మే 2021

## స్టాలిన్ ని చూసి నేర్చుకోండి

జాతికి సేవలందించిన వారు ప్రత్యర్థి పార్టీలకు చెందినా అవమానించకూడదు. వారు ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయాలుగా నిలవాలి. గుండెల్లో పెట్టుకోవాలి. అప్పుడే నాయకత్వం పరిమళిస్తుంది. అదే ఆదర్శాన్ని ఆచరించి చూపించారు తమిళ జనహృదయ విజేత, డీఎంకే అధినేత స్టాలిన్. మనం చూస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ లో కక్షలు , కార్పణ్యాలతో అధికార, ప్రతిపక్షాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. యుక్తాయుక్త విచక్షణ లేకుండా తలపడుతున్నారు. రాజకీయ , స్వార్ధ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలనూ పణంగా పెడుతున్నారు. ఇంకోవైపు ఎన్నిక ముగిసిన పశ్చిమబెంగాల్ కక్షలతో, ప్రతీకార దాడులతో రగులుతోంది. దేశంలో చాలా రాష్ట్రాలో అధికార, ప్రతిపక్షాల మధ్య ఇదే వాతావరణం. ఇటువంటి నేపథ్యంలో తొలిసారి గద్దెనెక్కుతున్న స్టాలిన్ రాజనీతిజ్ఞుడిగా తనను తాను నిరూపించుకున్నారు. ప్రత్యర్థిపార్టీ ఏఐఏడీఎంకే అగ్రనాయకురాలైన స్వర్గీయ జయలలిత చిత్రపటంతోపాటు, ఆమె నెలకొల్పిన అమ్మక్యాంటీన్లపై విధ్వంసానికి పాల్పడిన డీఎంకే కార్యకర్తలను పార్టీ నుంచి తొలగించారు. సొంతపార్టీ కార్యకర్తలపైనే కేసులు నమోదు చేయించారు. కొన్నేళ్ల క్రితం తమిళనాడులో అసలు ఇటువంటి పరిణామం ఊహించలేం. నాయకత్వమే పరస్పర దాడులకు ప్రోత్సహించేది. ఎంతటి ఘోరానికి పాల్పడినా తమ వారికి అండగా నిలిచేది. అటువంటి చోట ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది. తమిళనాడులో డీఎంకే, ఏఐఏడీఎంకే పరస్పర కత్తులు దూసుకుంటూ దాదాపు మూడు దశాబ్దాలు రాజకీయం నడిపాయి. కరుణానిధి, జయలలిత ఆయా పార్టీల సారథులుగా రాష్ట్ర ప్రజలనే రెండు వర్గాలుగా చీల్చి విభజించి పాలించారని చెప్పవచ్చు. మానవసంబంధాలను సైతం దెబ్బతీసే విధంగా రెండుపార్టీలకు చెందిన వారి మధ్య వివాహసంబంధాలు, వేడుకలు సైతం నిషిద్ధంగా మారాయి. ప్రత్యర్థి పార్టీలకు చెందిన నేతల శుభకార్యాలకు అగ్రనేతలే కాదు, స్థానిక నాయకులు కూడా హాజరయ్యేవారు కాదు. అంతటి విద్వేషం రెండు పార్టీల మధ్య కొనసాగుతుండేది. దానికి ముగింపు పలకాలనే 2016లోనే తమిళనాడు ముఖ్యమంత్రిగా జయలలిత ప్రమాణస్వీకార కార్యక్రమానికి స్టాలిన్ హాజరయ్యారు. దానిని డీఎంకే, ఏఐడీఎంకే వర్గాలు పెద్ద వింతగా చెప్పుకున్నాయి. కొత్త తరానికి ప్రాతినిధ్యం వహించే తాము మార్పునకు శ్రీకారం చుడుతున్నామనే సంకేతాలు స్టాలిన్ ఆరోజే అందించారు. ప్రతిపక్షంలో ఉండి మంచి సంబంధాల కోసం ఏదో చేశారనుకోలేం. తాజాగా ఘన విజయం సాధించిన తర్వాత కూడా తమ కార్యకర్తల అత్యుత్సాహానికి కళ్లెం వేశారు. తమిళనాడుకు సేవలందించిన నేతలను అవమానించడం సహించేది లేదని తన చర్యల ద్వారా స్పష్టం చేశారు. ఇది మిగిలిన రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలు నేర్చుకోవాల్సిన గుణపాఠం. తమిళనాడుకు మంచి పరిణామం. ఏఐఏడీఎంకే పై పెద్దగా వ్యతిరేకత లేకపోయినా డీఎంకే ను ప్రజలు ఆదరించడానికి స్టాలిన్ నాయకత్వమూ ఒక కారణంగా చెప్పాలి. గడచిన అయిదేళ్లుగా ఏఐఏడీఎంకే చాలా స్వల్పమైన ఆధిక్యంలో మాత్రమే ఉంది. పైపెచ్చు ఆ పార్టీలో అంతర్గత కలహాలు, దినకరన్ తిరుగుబాటు వంటి అనేక సమస్యలు ఉన్నాయి. సైగ చేస్తే చాలు గోడ దూకి వచ్చే వాళ్లు చాలా మందే ఉండేవారు. సరైన ప్రయత్నం చేస్తే ఏఐఏడీఎంకే కుప్పకూలి అధికారం డీఎంకే పరమై ఉండేది. అయినా విలువలకు కట్టుబడి ప్రజలు తమకు అధికారం ఇవ్వలేదని ఎన్నికల వరకూ వేచి చూశారు స్టాలిన్. అంతే కాకుండా 2019 లోక్ సభ ఎన్నికలలో స్వీపింగ్ విక్టరీ సాధించిన తర్వాత కూడా కంగారు పడలేదు. బలమైన పార్టీగా ఉండి కూడా ప్రభుత్వ పక్షం బలహీనంగా ఉందని పాలిట్రిక్స్ ప్లే చేయలేదు. ఆ పార్టీ ఎమ్మెల్యేలతో బేరసారాలకు పాల్పడలేదు. అంతేకాకుండా అధికారపార్టీని పెద్దగా ఇబ్బంది పెట్టకుండా నిర్మాణాత్మక సహకారాన్నే అందించారు. తమ పార్టీ నాయకుడు రాజా ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే క్షమాపణ చెప్పించారు. ఇవన్నీ నేటి రాజకీయ నాయకులు నేర్చుకోవాల్సిన , అలవరచుకోవాల్సిన లక్షణాలు. కేవలం తిట్లు, దూషణలు, అనుచిత ఆరోపణలతోనే ప్రజలు పట్టం గట్టరు. రాజకీయ హుందాతనం, నాయకత్వ సంయమనం కూడా చూస్తారనేందుకు స్టాలిన్ చక్కని ఉదాహరణ. ఎన్నికలు ముగిశాయి. పశ్చిమబెంగాల్ రావణకాష్టంగా రగులుతోంది. ప్రత్యర్థులపై దాడులు సాగుతున్నాయి. ఒకనాడు దేశానికి దారి చూపిన రాష్ట్రం . ప్రగతి శీల భావ జాలానికి పునాదులు వేసిన ప్రాంతం. బీజేపీకి భవిష్యత్తులో జాతీయ స్థాయి ప్రత్యామ్నాయానికి మార్గం చూపిందని దేశమంతా సంతోషిస్తోంది. కానీ ఆ రాష్ట్రంలో సంకుచిత ధోరణితో రాజకీయ పక్షాలు కొట్టుకుంటున్నాయి. అధికార తృణమూల్ ఆజ్యం పోస్తోంది. ఆంధ్రప్రదేశ్ విషయం చెప్పనే అవసరం లేదు. చంద్రబాబు నాయుడు, జగన్ రాజకీయ ప్రత్యర్థులన్న మాట మరిచిపోయారు. పరస్పరం పాత కక్షలున్న శత్రువులుగా ప్రవర్తిస్తున్నారు. గతంలో విలువలు మరిచి ఎమ్మెల్యేలను చేర్చుకుని తెలుగుదేశం పార్టీ అధినేత వైసీపీని దెబ్బతీయాలని చూశారు. ప్రజలు గుణపాఠం చెప్పారు. ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి టీడీపీ ఎమ్మెల్యేలను చేర్చుకోకుండానే ఆ పార్టీలో అగ్ర నాయకులందర్నీ టార్గెట్ చేస్తూ తెలుగుదేశాన్ని నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తున్నారు . ప్రజలకు కక్షా పూరిత రాజకీయాలు అవసరం లేదు. మంచి పరిపాలన మాత్రమే కావాలి. తమిళనాడు నుంచి వివిధ సంక్షేమ పథకాలను మనవాళ్లు కాపీ కొడుతుంటారు.

# ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో కరోనా నిర్మూలనకు ఉచిత కషాయం పంపిణీ

నెల్లూరు కరోనా వైరస్ తో ప్రజలు భయబ్రాంతులకు గురి అవుతున్నారు, ప్రేవేట్,ప్రభుత్వ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ఆక్సిజన్ అందక,సరిఅయిన చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు చూస్తున్నాం, భారతీయ సంస్కృతిలో ఆయుర్వేదం కు ఎంతో శక్తి,విశిష్టత ఉంది అవి భారతీయులు వినియోగించులేక పోవడంతో ఇతర దేశాల్లో భారతీయ ఆయుర్వేదం ను వాడుతున్నారు. ఇప్పుడు కరోనా వైరస్ ను కూడా ఆయుర్వేదం తో కట్టడి చేయవచ్చు అని ఆయుర్వేద వైద్యులు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ( ఆర్ ఎస్ ఎస్)ఆధ్వర్యంలో ఆయుర్వేద మూలికలతో కషాయం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శనివారం రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ( ఆర్ ఎస్ ఎస్)ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద కరోనా నిర్మూలన కు ఉచిత కషాయం పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో గూడూరు ఆపద్బాంధవుడు సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోటా సునీల్ కుమార్ స్వామి ముఖ్య అథిగా పాల్గున్ని ఆయన చేతుల మీదుగా ప్రజలకు కషాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ విపత్తు వచ్చినా ఆర్ ఎస్ ఎస్ ముందుండి సహాయం చేస్తుందని, అందులో భాగంగా కరోనా నిర్మూలనకు ఈకషాయంచాలాఉపయోగపడుతుందని ఆయన వెల్లడించారు. ఈ కషాయం లో ఆయుర్వేదిక్ సంబంధించినటువంటి వస్తువులతో తయారు చేయడం జరిగిందని దీనివల్ల కరోనా నిర్మూలనకు ఈ కషాయం చాలా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు, ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు, తమ తమ ఇంట్లో కూడా ఈ కషాయం తయారు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం ఆర్ఎస్ఎస్ నగర సంఘచాలక్ సేగు ప్రసాద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఆర్ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ప్రతి కేంద్రంలో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమం ప్రతీ రోజు గూడూరు టవర్ క్లాక్ సెంటర్ వద్ద ఉదయం 6:30 నుండి 8:00వరకుజరుగుతుందనితెలిపారు. అందుబాటులో ఉన్నప్రజలు ఈకషాయంను ఉపయోగించుకోవాలి అని ఆయన కోరారు.,ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు ప్రసాద్ రెడ్డి , విగ్నేష్ సురేంద్ర , మల్లికార్జున, ఆర్ ఆర్ ఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్లపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విధించడం పై రాజస్థాన్ మంత్రి విమర్శలు

జైపూర్ మే 8 కొవిడ్-19 వ్యాక్సిన్లపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విధించడం, బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల అనంతరం పెట్రో ధరల పెంపుపై మోదీ సర్కార్ లక్ష్యంగా కాంగ్రెస్ నేత, రాజస్థాన్ మంత్రి ప్రతాప్ ఖచరియవస్ విమర్శలు గుప్పించారు. దేశంలో పౌరులందరికి ఉచితంగా కొవిడ్ వ్యాక్సిన్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉచిత వ్యాక్సిన్ పొందడం పౌరుల హక్కని..దీనిపై ఎలాంటి చర్చ లేకుండా సత్వరమే పౌరులందరికీ ఉచిత వ్యాక్సినేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే వైపే.. డొక్కా చూపు



గుంటూరు, మే 8, (న్యూస్ పల్స్)ఎప్పుడు కుదిరితే అప్పుడు తన సొంత నియోజకవర్గంలో పాగా వేయాలని భావిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మె ల్సీ డొక్కా మాణిక్య వరప్రసాదరావు ఆశలు ఫలించేనా ? ఆయనకు వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కేనా? ఇదీ ఇప్పుడు గుంటూరు జిల్లా తాడికొండ నియజకవర్గం రాజకీయ నేతల మధ్య సాగుతున్న కీలక చర్చ. డొక్కా మాణిక్య వరప్రసాదరావు కు తాడికొండ నియోజకవర్గం అంటే మహాప్రీతి. ఆయన ఇక్కడ నుంచి గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు? కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా కూడా పనిచేశారు. తర్వాత టీడీపీలోకి వచ్చి ఎమ్మెల్సీ అయిన డొక్కా మాణిక్య వరప్రసాదరావు గత ఎన్నికల్లో తిరిగి తాడికొండ నుంచి పోటీ చేసేందుకు సర్వశక్తులా ప్రయత్నాలు చేశారు. స్థానిక టీడీపీ నేతల్లో కొందరు ఒప్పుకోకపోవడంతో ఆయన అయిష్టంగానే పక్కనే ఉన్న ప్రత్తిపాడు నుంచి పోటీ చేసి ఓడిపోవాల్సి వచ్చింది. గత ఎన్నికల్లో ఓడినా? ఆయనకు అంతకు ముందే చంద్రబాబు ఎమ్మెల్సీ ఇచ్చినా.. పార్టీలో ఉండకుండా.. కేవలం తాడికొండపై ప్రేమతో వైసీపీలో చేరారన్న ప్రచారం ఉంది. ఎలాగైనా వచ్చే ఎన్నికల నాటికి తాడికొండ టికెట్ దక్కించుకుని మళ్లీ తన కంచుకోట తాడికొండలో పాగా వేయాలన్నదే డొక్కా మాణిక్య వరప్రసాదరావు ప్లాన్. ఇందుకోసం ఆయన ఇప్పటి నుంచే బాగా గ్రౌండ్ వర్క్ చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి వైసీపీ నాయకురాలు డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి. ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న డాక్టర్ శ్రీదేవిపై స్థానికంగా కొంత వ్యతిరేకత కనిపిస్తోంది. ముఖ్యంగా ఆమె దూకుడుతో సొంత పార్టీ నేతలే.. ఆమెను పక్కన పెట్టాలనే డిమాండ్ చేస్తున్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలు కూడా జిల్లా స్థాయిలో అనేక మంది నేతలు ఆమెకు యాంటీ అయిపోవడానికి కారణమయ్యాయి. ఇటు నియోజకవర్గంలోనూ వైసీపీ శ్రీదేవి అనుకూల వర్గం.. శ్రీదేవి వ్యతిరేక వర్గంగా రెండుగా చీలిపోయింది. ప్రస్తుతం లోపాయికారీగా.. ఆమెపై వ్యతిరేకత సాగుతున్నా.. పైకి మాత్రం అంతా బాగున్నట్టుగానే శ్రీదేవి వర్గం ప్రచారం చేసుకుంటోంది. తాడికొండలో ప్రస్తుతం ఉన్న పొలిటికల్ సినారియో చూస్తే ఎమ్మెల్యే శ్రీదేవి వల్ల ఇక్కడ తమకు జరిగిన అభివృద్ధి అంటూ ఏమీలేదనే వాదనతో పాటు.. రాజధాని అమరావతిపై ఆమె చేసిన కామెంట్లు .. వంటివి ఆమె పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతకు కారణమవుతున్నాయి. దీంతో ఆమెను మార్చడం ఖాయమని అంటున్నారు వైసీపీలోని కొందరు నాయకులు. ఇప్పుడు ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టిన డొక్కా మాణిక్య వరప్రసాదరావు స్థానిక నేతలతో టచ్‌లో ఉంటూ.. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెడుతున్నారట. మరో ట్విస్ట్ ఏంటంటే శ్రీదేవికి బాపట్ల ఎంపీ నందిగం సురేష్‌కు ( సురేష్‌ది కూడా తాడికొండే) మధ్య కూల్ వాటర్ పోసినా పెట్రోల్ మాదిరిగా మండుతోంది. సురేష్ కూడా ఇక్కడ రాజకీయాల్లో జోక్యం చేసుకుంటూ శ్రీదేవికి తలపోటుగా మారారు. ఆయన కూడా వచ్చే ఎన్నికల్లో ఇక్కడ ఎమ్మెల్యేగా పోటీ చేయాలని తన వర్గాన్ని పెంచుకుంటున్నారు. మరి శ్రీదేవి, సురేష్‌ను తట్టుకుని డొక్కా మాణిక్య వరప్రసాదరావు వేసే వ్యూహాలు ఎన్నికల నాటికి వర్కవుట్ అవుతాయా ? అన్నది

# పితాని సైలెంట్ స్టోరీ...

ఏలూరు, మే 8, (న్యూస్ పల్స్)యన మాజీ మంత్రి, ప్రస్తుతం టీడీపీలో ఉన్నారు. అయినప్పటికీ.. ఇప్పుడు ఎక్కడా ఆయన బయటకు రావడం లేదు. దీనికి కారణం ఏంటి? ఎంతో అనుభవం ఉన్న ఆయన ఎందుకు సైలెంట్ అయ్యారు ? ఇటీవల జరిగిన స్థానిక, మునిసిపల్ ఎన్నికల్లోనూ ఆయన ఇంటి నుంచి బయటకు రాలేదని.. టీడీపీలో చర్చ సాగుతోంది. దీంతో ఆయన పార్టీలో సైలెంట్ అయ్యారా ? ఏకంగా రాజకీయాల్లోనే సైలెంట్ అయ్యారా ? అనే చర్చ సాగుతుండడం గమనార్హం. విషయంలోకి వెళ్తే.. కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడిగా ఉండి.. రాష్ట్ర విభజన తర్వాత .. టీడీపీలోకి వచ్చిన మాజీ మంత్రి పితాని సత్యనారాయణ. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ విజయాలు దక్కించుకున్న పితాని సత్యనారాయణ గత 2014లో టీడీపీ టికెట్‌పై విజయం సాధించారు. ఈ క్రమంలోనే ఆయనకు చంద్రబాబు మంత్రి పదవి ఇచ్చారు. అయితే.. గత ఎన్నికల సమయంలో వైసీపీ నుంచి ఆఫర్ వచ్చిందనే ప్రచారం జరిగింది. అయినప్పటికీ.. ఆయన సైలెంట్ అయ్యారు. అదే సమయంలో జనసేనాని పవన్ పై విమర్శలు చేయడం ద్వారా.. వివాదాస్పదం కూడా అయ్యారు. సరే.. గత ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసినా.. వైసీపీ అభ్యర్థి, ప్రస్తుత మంత్రి రంగనాథరాజుపై ఓటమిపాలయ్యారు. ఇక, అప్పటి నుంచి దూకుడు రాజకీయం మానేశారు. టీడీపీలో నే ఉన్నప్పటికీ పితాని సత్యనారాయణ సైలెంట్‌గా ఉంటున్నారు. దీనికి ప్రధాన కారణం.. ఈఎస్ఐ మందుల కుంభకోణంలో మంత్రి పితాని కుమారుడి పేరు బయటకు రావడమే. అయితే.. నిజానికి రాజకీయాల్లో ఉన్నవారికి ఇలాంటి వివాదాలు, వ్యాఖ్యలు.. సర్వసాధారణం. వీటికి ప్రతి విమర్శలు చేయడమో.. లేక.. కాదని తప్పించుకోవడమో.. నాయకులు చేస్తుంటారు. అయితే.. పితాని విషయంలో మాత్రం రెండూ చేయలేదు. ఆయనే పూర్తిగా సైలెంట్ అయ్యారు. దీనికి రీజన్ ఏంటనేది ఇప్పటికీ ఎవరికీ అంతుపట్టడం లేదు. వైసీపీలోకి వెళ్లే ఉద్దేశం తనకు లేదని ఇటీవల కూడా ఆయన చెప్పారు.

అలాంటప్పుడు పితాని సత్యనారాయణ ఎందుకు మౌనంగా ఉంటున్నారు? అనేది ప్రశ్న. అయితే.. కేసు నేపథ్యంలో అధికార పార్టీతో లాలూచీ పడ్డారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఆయన మౌనంగా ఉంటున్నారని అంటున్నారు. చంద్రబాబు పార్టీ పదవుల విషయంలో రెండు కీలక పదవులు కట్టబెట్టినా పితాని సత్యనారాయణ ఆ దిశగా పని చేయడం లేదు. ఇటు నియోజకవర్గంలోనూ ఫుల్ సైలెంట్ అయిపోయారు. ఇక మరో ఇద్దరు బీసీ మాజీ మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రపై కేసులు వచ్చినప్పుడు చంద్రబాబు, పార్టీ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా చేసిన హడావిడి పితాని సత్యనారాయణ విషయంలో చేయలేదని.. తనను పట్టించుకోలేదన్న ఆవేదన కూడా ఆయనకు ఉందట. ఇవన్నీ ఆయన్ను సైలెంట్ చేశాయంటున్నారు. మరి ఆయన ఎప్పటికి యాక్టివ్ అవుతారు ? ఆయన పొలిటికల్ జర్నీలో కొత్త మార్పులు ఉంటాయా ? అన్నది చూడాలి.

# రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ అందోళనలు

విజయవాడ ఏపీ వ్యాప్తంగా టీడీపీ నిరసన కార్యక్ర మాలు చేపట్టారు. వ్యాక్సిన్ సరఫరా చేయండి.. ప్రాణాలు కాపాడండి అనే నినాదంతో నిరసనలు కొనసాగిస్తు న్నారు. చేయనుంది. 18 ఏళ్లు నిండిన వారందరికీ ప్రభుత్వం వ్యాక్సిన్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ విశాఖలో టీడీపీ నేతలు చేపట్టిన నిరసన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో టీడీపీ నేతలు వ్యాక్షిన్ విషయంలో ప్రభుత్వం తీరుపై నిరసన వ్యక్తం చేశారు. సీఎం హోదాలో ఉండి వ్యాక్షిన్ ను ప్రతిఒక్కరికి అందించడంలో జగన్ వైఫల్యం చెందారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే ప్రతిఒక్కరికి వ్యాక్షిన్ అందించాలని డిమాండ్ చేశారు. కరోనా కట్టడిలో సీఎం జగన్ మోహన్ రెడ్డి విఫలమ య్యారని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు ఆరోపించారు. చిత్తశుద్ధి ఉంటే జగన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చదువురాని వ్యక్తి సీఎంగా ఉన్నా ప్రజలు రాష్ట్రాన్ని కాపాడేవారని విమర్శించారు.

జగన్ పొరుగు రాష్ట్రాలను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. కేసుల భయంతోనే ప్రధాని మోదీని సీఎం పొగుడుతున్నా రని అచ్చెన్న ఎద్దేవా చేశారు. కేసులు పెట్టాల్సింది చంద్రబాబుపై కాదని.. ప్రజల చావుకు కారణమవుతున్న జగన్పై కేసులు పెట్టాలని అచ్చెన్న ధ్వజమెత్తారు.

# అంతా తానై.. జగన్

విజయవాడ, మే 8, (న్యూస్ పల్స్)ఏపీలో ముఖ్యమంత్రిగా జగన్ ఉన్నారు. ఆయన అటు పార్టీకి పెద్ద, ఇటు ప్రభుత్వానికి సారధి కూడా ఆయనే. ఇలా ఎంతో గురుతరమైన బాధ్యతలను మోస్తున్న జగన్ తానే సర్వం సహా అన్నట్లుగా ప్రభుత్వాన్ని మార్చేశారు. జగన్ అధికారం చేపట్టాక కొన్ని విషయాలను గమనిస్తే ఆయన అనుసరిస్తున్న తీరు పెద్ద ఎత్తున చర్చకు వస్తోంది. జగన్ సీఎం అయ్యాక అసెంబ్లీ సమావేశాలు జరిగింది చాలా చాలా తక్కువ. అదే విధంగా జగన్ హయాంలో మంత్రి వర్గ సమావేశాలు కూడా చాలా తక్కువగా జరిగాయని ఈ సందర్భంగా గుర్తుపెట్టుకోవాలి. అదే సమయంలో జగన్ మీడియా సమావేశాలకు బహు దూరం. మొత్తానికి పూర్తి ప్రత్యేకతలతోనే జగన్ రెండేళ్ల ఏలుబడి సాగిందనే చెప్పాలి. ఇదిలా ఉంటే విపక్షంలో ఉన్నపుడు అసెంబ్లీ సమావేశాలు ఎక్కువ రోజులు నిర్వహించాలని జగన్ గట్టిగా డిమాండ్ చేస్తూ వచ్చారు. అయితే జగన్ సర్కార్ తో పోలిస్తే నాటి టీడీపీ సర్కార్ నెల రోజుల పాటు బడ్జెట్ సమావేశాలు నిర్వహించేది. అలాగే వర్షాకాల, శీతాకాల సమావేశాలు కూడా ఠంచనుగా అయిదేళ్ళూ సాగాయి. మొత్తానికి కనీసంగా అయినా నలభై రోజూలకు పైగా అసెంబ్లీ పనిదినాలు నాడు నమోదు అయ్యాయి. ఇక జగన్ విపక్ష నేతగా చివరి రెండేళ్ళ కాలం అసెంబ్లీకి డుమ్మా కొట్టారు. ఆయన పాదయాత్ర పేరిట జనాల్లో ఉండడం వల్ల అసెంబ్లీకి హాజరు కాలేదు. ఇక జగన్ సీఎం అయ్యాక అసెంబ్లీ పనిదినాలు బొత్తిగా తగ్గిపోయాయి అన్న విమర్శ అయితే ఉంది. ఆయన 2019 మే 30న సీఎం గా బాధ్యతలు స్వీకరించారు. ఆ తరువాత జూన్ లో అసెంబ్లీ బడ్జెట్ సెషన్ నిర్వహించారు. అదొక్కటే ఈ రెండేళ్ల కాలంలో ఎక్కువ రోజులు జరిగిన సమావేశాలుగా చెప్పుకోవాలి. ఇక అదే ఏడాది శీతాకాల సమావేశాలు కూడా వారం రోజులకు పైగా సాగాయి. 2020లో అయితే బడ్జెట్ సమావేశాలు కరోనా వల్ల రద్దు అయ్యాయి. జూన్ లో కేవలం రెండు రోజులు మాత్రమే జరిగాయి. ఇక శీతాకాల సమావేశాలు కూడా పెద్దగా జరగలేదు. ఇక 2021లో చూసుకుంటే మరో మారు బడ్జెట్ సమావేశాలు రద్దు అయ్యాయి. జూన్ లో ద్రవ్య బిల్లుల ఆమోదానికి మమ అనిపించేస్తారు అంటున్నారు. మొత్తానికి జగన్ హయాంలో అసెంబ్లీ సెషన్ అన్నది పెద్దగా సాగడంలేదని విపక్షాలు అంటున్నారు. సీఎం అయిన కొత్తలో నెలలో రెండు సార్లు మంత్రి వర్గం సమావేశం కావాలని నిర్ణయించారు. కొన్నాళ్ళు అలా సాగినా తరువాత మాత్రం ఎందుకో ఆగిపోయింది. ఇక కరోనా ఎఫెక్ట్ తరువాత పూర్తిగా ఆ నియమం దారి తప్పేసింది. మంత్రి వర్గ సమావేశాలు తరచూ నిర్వహించడం ద్వారా రాష్ట్రంలోని కీలకమైన అంశాల మీద కూలంకషంగా చర్చించి నిర్ణయాలు తీసుకునే చాన్స్ ఉంది. అలాగే ఎంత గోల అని అనుకున్నా అసెంబ్లీ సమావేశాల నిర్వహణ వల్ల ప్రజా సమస్యలు ఏదో రూపంలో వెలుగు చూస్తాయి. జగన్ మీడియాకు దూరం కావడం వల్ల జనం గొంతుక ఏంటి అన్నది ఆయనకు డైరెక్ట్ గా తెలిసే అవకాశం లేకుండా పోతోంది అంటున్నారు. మొత్తానికి ఎటువంటి పెను విపత్తులు ఏపీలో వచ్చినా జగన్ తాను ఒక్కడే నిర్ణయాలు తీసుకుంటున్నారు అన్న అపప్రథ అయితే ఉంది.

## అన్నీ వర్గాలను ఆకట్టుకుంటూ....

### పక్కా ప్రణాళికతో...

విజయవాడ, మే 8, (న్యూస్ పల్స్)వరీ వదలం‘-ఇది తరచుగా వైసీపీ అధినేత, సీఎం జగన్ చేసే కామెంట్. అంటే.. రాజకీయంగా తనకు శత్రువులుగా ఉన్న వారిని ఎవరినీ వదలను అని చెప్పడంలోనే అందరూ మీనింగ్ చూస్తారు. కానీ, నిజానికి.. ఈ ఒక్కటే మీనింగ్ కాదు.. ఈ విషయాన్ని వైసీపీ నాయకులు కూడా చెబుతున్నారు. పార్టీ పరంగా.. ప్రజల పరంగా.. కూడా జగన్‌కు చాలా దూరదృష్టి ఉందని చెబుతున్నారు. ఎవరినీ వదలను అంటే.. పార్టీ పరంగా .. చిన్నా చితకా.. నేతలను ఎవరినీ వదిలేయనని, అందరినీ.. ఆదరంగా చూస్తానని అర్థమని చెబుతున్నారు. ఈ విషయమే .. పార్టీని ముందుకు నడిపిస్తోందని అంటున్నారు. అంటే.. పార్టీలో విభేదాలు ఉన్నప్పటికీ.. అందరినీ కలుపుకొనిపోతారని అంటున్నారు. ఇక, ప్రజల పరంగా చూసుకుంటే.. ఇప్పటి వరకు ఈ రెండేళ్ల కాలంలో జగన్.. పాలన గమనిస్తే.. కేవలం రైతులు, పేదలు, మహిళ లు.. వెనుకబడిన దళిత వర్గాలకు మాత్రమే పరిమితమైనట్టు కనిపిస్తోంది. అయితే.. ఎన్నికల నాటికి ఈ పరిస్థితి కొనసాగితే.. మధ్యతరగతి వర్గాల్లోనూ.. అగ్రవర్ణాల్లోనూ పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంటుందని పార్టీ నేతలు భావిస్తున్నారు. కేవలం పాలన, ప్రభుత్వం ఉన్నది.. పేదల కోసమేనా.. మహిళల కోసమేనా.. వెనకపడిన వర్గాల కోసమేనా? అనే మాట వినిపిస్తోంది. ఈ క్రమంలో అలెర్ట్ అయిన.. వైసీపీ అధిష్టానం.. ఈ పరిస్థితి మరింత ముదరకుండా చూసేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అటు అగ్రవర్ణాలను, మధ్యతరగతి ఓటు బ్యాంకును చెడిపోకుండా చూసుకునేందుకు ఇప్పుడు వారికి కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు.. అందించేందుకు జగన్ అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే జగనన్న టౌన్ షిప్‌లకు ఆయన శ్రీకారం చుట్టినట్టు వైసీపీ నాయకులు చెబుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో నివసించే మధ్యతరగతి ప్రజల కోసం జగనన్న స్మార్ట్ టౌన్ల పేరిట ఎం.ఐ.జి. లేఅవుట్ల ను ఏర్పాటు చేయనున్నారు. ఇది వచ్చే ఏడాది మొదట్లో ప్రారంభించనున్నారు. ఈ పథకం కింద.. లాభ నష్టాలు లేని విధంగా స్థలాలను మధ్యతరగతి వర్గాలకు విక్రయించ నున్నారు. దీంతో ఇప్పటి వరకు మధ్య తరగతి వర్గాలకు ప్రభుత్వం దూరంగా ఉందనే భావనను తుడిచి పెట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని వైసీపీ నాయకులు చెబుతున్నారు. మరి ఇది ఏమేరకు వర్కవుట్ అవుతుందో చూడాలి. జగన్ ప్లాన్ ప్రకారం పేదలు, మధ్యతరగతి ప్రజల ఓట్ల టార్గెట్‌తో పాటు అటు పట్టణాల్లో ఉన్న ఉన్నత ఆదాయ వర్గాల వారిని కూడా తన వైపునకు తిప్పుకునే కార్యక్రమం కూడా మొదలైనట్టే కనపడుతోంది.

# రోగులతో కిక్కిరిసిన కాకినాడ ఆసుపత్రి

కాకినాడ తూర్పు గోదావరి జిల్లా కాకినాడ ప్రభు త్వ ఆస్పత్రిలో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. ఐదో వార్డులో ఒకే బెడ్ పై ముగ్గురు కోవిడ్ బాధితులకు చికిత్స అందిస్తున్నారు. బెడ్ పక్కన, నేలపై, కుర్చీలోనూ కోవిడ్ బాధితులు చికిత్స పొందుతున్నారు. గత్యంతరం లేక అదే వార్డులో వైద్యం చేయించు కుంటున్నామని రోగులు చెబుతు న్నారు. తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తం గా కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య పెరిగిపోవడంతో ఒక్కసారిగా కోవిడ్ రోగులంతా చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకున్నారు. కాజువాలిటీలో గత రెండు రోజుల క్రితం 5 వ వార్డులో ఉన్న పరిస్థితులను అక్కడున్న బాధితులు కొంతమంది వీడియో తీసి బయటికి పంపించారు. ఇది ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒకే బెడ్ పై ముగ్గురిని పడుకోబెట్టి, అదే విధంగా పక్కన, కింద, కుర్జీలో, బల్లలపై, నేలపైన రోగులను పడుకో బెట్టి వైద్యం అందిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా కరోనా ఒక్కసారిగా పెరిగిపోవడంతో సామాన్య ప్రజలంతా కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రికి రావడంతో ఈ ఘటన చోటు చేసుకుందని వైద్య ఆరోగ్య సిబ్బంది చెబుతున్నారు.




# నరేగా లో ఏపీ టాప్

తిరుపతి, మే 8, (న్యూస్ పల్స్)కార్మికులకు ఉపాధి కల్పించడానికి నరేగానిధులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగా ఉపయోగించుకోగలిగింది. వేతన ఉపాధి పెరుగుదల, వస్తు వ్యయం అలాగే కొత్త జాబ్ కార్డుల జారీతో, 2020-21 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ యొక్క మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా మంచి లబ్ధిని పొందింది. కార్మికులకు ఉపాధి కల్పించడానికి, సంబంధిత మెటీరియల్ వేతనాలకు నరేగా నిధులను ఆంధ్రప్రదేశ్ బాగా ఉపయోగించుకోగలిగింది. లాక్డౌన్ వలన కలిగిన ఇబ్బందులు, కరోనా మహమ్మారితో వచ్చిన కష్టాలకు తోడుగా, వెనుతిరిగి వచ్చిన వలస కార్మికులతో చిక్కుల్లో పడ్డ ఏపీకి, కేంద్ర పథకం నరేగా వేలాది మంది కార్మికులకు జీవనోపాధిని సంపాదించడానికి సహాయపడింది.

ఈ పథకంలోని కొంత భాగాన్ని ఉపయోగించి భవనాలు, హౌసింగ్ అంగన్వాడీలు, గ్రామ కార్యదర్శులు, రైతు భరోసా కేంద్రాలు వంటి ఆస్తులను కూడా రాష్ట్రం సృష్టించగలిగింది.సామాజిక కార్యకర్తలు, సామాజిక శాస్త్రవేత్తల బృందం ప్రాతినిధ్యం వహిస్తున్న లిబ్టెక్ సంకలనం చేసిన ఒక విశ్లేషణాత్మక నివేదిక ప్రకారం మొత్తం 2018-19 ఆర్థిక సంవత్సరం నుండి 2020-21 వరకు 2020-21 ఆర్థిక సంవత్సరానికి ఈ పథకం కింద కేంద్రం విడుదల చేసిన 12 1,12,443.9 కోట్ల నిధులు, ఆంధ్రప్రదేశ్ వాటా, 10,365.5 కోట్లు (9.21%). మార్చి 31, 2021 నాటికి అందుబాటులో ఉన్న డేటాను ఉపయోగించాముఅలాగే నరేగా ఖర్చు, జాబ్ కార్డులు, ఉపాధి సృష్టి, చెల్లింపు సమస్యల వంటి ముఖ్య అంశాలపై దృష్టి కేంద్రీకరించాము" అని లిబ్టెక్ సభ్యులలో ఒకరైన చక్రధర్ బుద్ధుడు చెప్పారు. మొదటిసారి, రాష్ట్రంలో నరేగా ఖర్చు 10,000 కోట్లు దాటిందని ఆయన అభిప్రాయపడ్డారు. గత రెండేళ్లతో పోలిస్తే, ఖర్చు 10,020 కోట్లకు పెరిగింది. వాస్తవానికి ఈ పథకం రాష్ట్రంలో అమలు మొదలైన తరువాత చేసిన ఖర్చులో ఈ సంవత్సరం చేసిన ఖర్చు చరిత్రలో అత్యధికం.దీనితో, మొత్తం వ్యయాల విషయంలో దేశంలో మూడవ స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలిచింది. "డ్యూయల్ మస్టర్ వ్యవస్థ ఖర్చు పెరగడానికి కూడా దోహదపడింది" అని బుద్ధుడు వివరించారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 4.4 లక్షల (4,46,571) కొత్త జాబ్ కార్డులు అలాగే, మొత్తం 7.3 లక్షల (7,29,121) కార్మికులను చేర్చారు. రాష్ట్రంలో ఈ పథకం ప్రారంభమైనప్పటి నుండి జారీ చేయబడిన అన్ని జాబ్ కార్డులలో ఇది 3.44% ఎక్కువ.అనంతపూర్ జిల్లా (53,844), విశాఖపట్నం జిల్లా (52,062), నెల్లూరు జిల్లాలో (15,689) అత్యధికంగా కొత్త జాబ్ కార్డులు జారీ చేశారు. ఈ సంవత్సరం, 26.04 కోట్ల పెర్సోండేలు ఉత్పత్తి చేశారు. గత మూడేళ్ళలో ఇదే అత్యధికం. 2019-20లో 20.08 కోట్ల నుండి 30% పెరుగుదల. "ఆసక్తికరంగా, 2020-21 ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెలల్లో మొత్తం పెర్సోండేలలో 75% ఉత్పత్తి చేయబడ్డాయి" అని బుద్ధుడు చెప్పారు.కార్మికులు తమ పని చేసిన 15 రోజులలోపు చెల్లింపులను విడుదల చేయాల్సిన చట్టం ఉన్నప్పటికీ, కేంద్రం అరుదుగా నిధులను సమయానికి విడుదల చేస్తుంది. చెల్లింపులు ప్రాసెస్ చేసిన తర్వాత కూడా, చాలా లావాదేవీలు బ్యాంకు స్థాయిలో చిక్కుకుపోతాయి. జాబ్ కార్డ్ లేదా ఖాతా సంబంధిత సమస్యలకు లింక్ చేసే ఆధార్ వలన ఎన్నో సమస్యలు వస్తాయి. అయినా, ఆంధ్రప్రదేశ్ నరేగా నిధులను సమర్థంగా వాడుకోగాలిగింది. ఇక నరేగా నిధుల వాడకం విషయంలో విజయనగరం జిల్లా చెత్త పనితీరు చూపించింది. ఇక్కడ గ్రామ పంచాయతీలలో అత్యల్ప శాతం నమోదైంది, అదే గుంటూరు జిల్లాలో అత్యధికంగా ఉంది. "ఈ పథకం అమలును మరింత మెరుగుపరచడానికి అవకాశం ఉంది, ఇది చాలా అర్హులైన వర్గాలకు వారి జీవనోపాధి హక్కును ఇస్తుంది" అని బుద్ధుడు చెప్పారు

# ఎందుకు.. ఆ ముగ్గురు....

## టార్గెట్ చేస్తున్నారు...

విజయవాడ, మే 8 (న్యూస్ పల్స్)టార్గెట్ జగన్.. అయితే.. ఇదేదో.. ప్రధాన ప్రతిపక్షం టీడీపీకి సంబంధించిన విషయం కాదు. ముగ్గురు నాయకులు.. భిన్నమైన సామాజిక వర్గాలకు చెందినవారు.. ఇప్పుడు జగన్ టార్గెట్‌గా రాజకీయాలు చేస్తున్నారు. అందులోనూ.. ఒకరు వైసీపీ టికెట్‌పై గత ఎన్నికల్లో విజయం సాధించిన నాయకుడే. మరొకరు రాజకీయాలకు దూరంగా ఉన్న మహామేధావి. ఇక, మరొకరు.. టీడీపీలో ఉన్నారో.. లేదో తెలియని.. టీడీపీ నాయకుడు. ఇప్పుడు వీరి లక్ష్యం మొత్తం.. ఏపీ సీఎం జగన్. జగన్‌ను టార్గెట్ గా చేసుకుని వీరు చేస్తోన్న విమర్శలు చూస్తుంటే రకరకాల సందేహాలకు తావిచ్చేలా ఉన్నాయి.వీరు జగన్‌ను టార్గెట్ చేస్తోన్నా వీరి నేపథ్యం మాత్రం వేరు. వీరు భిన్నమైన పార్టీలకు చెందిన వారు.. భిన్నమైన ప్రాంతాలకు చెందిన వారు.. భిన్నమైన సామాజిక వర్గాలకు చెందినవారు.. వీరంతా జగన్‌పై మూకుమ్మడిగా దాడి చేయడం ఎందుకు ? ఏం జరిగింది ? ఇదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. సరే.. ఇంతకీ వీరెవరు.? అంటే.. ఒకరు వైసీపీ నుంచి విజయం సాధించిన ఎంపీ కనుమూరి రఘురామకృష్ణరాజు, రెండు.. మాజీ ఎంపీ.. గత ఎన్నికల్లో టీడీపీ టికెట్‌పై ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన సబ్బం హరి..(మృతి చెందారు) మూడు.. ప్రస్తుతం యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరంగా ఉండి.. తను చెప్పేది ఎంతో దూరదృష్టితో చెబుతున్నానని చెప్పే.. మాజీ ఎంపీ.. ఉండవల్లి అరుణ్‌కుమార్.వీరు నోరు విప్పితే.. టార్గెట్ వైఎస్ జగన్. సబ్బంహరి కానీ, రఘురామకృష్ణరాజు కానీ.. నేరుగా జగన్‌ను విమర్శిస్తున్నారు. ఇక, ఉండవల్లి.. జగన్ మంచి కోరుకుంటున్నట్టుగా ఉంటూనే ఆయనను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారనే విషయం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. 'మీకు జైలు కొత్తా..?" అంటూ.. కొన్ని రోజుల కిందట ఉండవల్లి తీవ్ర విమర్శలు చేశారు. ఇక, రఘురామ ఏకంగా.. జగన్ బెయిల్ రద్దు చేయాలని కోరుతూ.. సీబీఐ కోర్టులో పిటిషన్ వేశారు.సబ్బం హరి కూడా ఇదే తరహాలో వారాంతపు కొలువు (అనుకూలమీడియాలో డిబేట్) పెట్టిమరీ.. జగన్‌పై విరుచుకుపడుతున్నారు. మొత్తంగా చూస్తే.. వీరి టార్గెట్ మాత్రం జగన్. ఇంతకీ వీరు ఆశించేదేంటి? అంటే.. ప్రభుత్వం మార్పా.. లేక జగన్ మార్పా? అనేది ఒక అనిశ్చిత పరిస్థితి!! ఇక, ఈ ముగ్గురిని కట్టడి చేయడంపై వైసీపీ కూడా దృష్టి పెట్టడం లేదు. ప్రజలు పట్టించుకోవడం లేదనో.. ఔట్ డేటెడ్ నేతలు అయిపోయారనో భావిస్తున్నట్టుంది. కానీ, మేధావుల మధ్య మాత్రం ఈ ముగ్గురి గురించి చర్చనడుస్తుండడం గమనార్హం.

# వెల్లంపల్లి మీద కత్తి...

విజయవాడ, మే 8, (న్యూస్ పల్స్)ల్లంపల్లి శ్రీనివాస్ నిజంగా అదృష్టవంతుడు. వైసీపీలో చేరిన వెంటనే ఆయన ఎమ్మెల్యే కావడం, వెనువెంటనే మంత్రి పదవి దక్కడం ఆయన అదృష్టంగానే భావించాలి. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి వెల్లంపల్లి శ్రీనివాస్ రెండుసార్లు గెలిచారు. ఒకసారి ప్రజారాజ్యం నుంచి పోటీ చేసి గెలుపొందగా, తిరిగి 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి విజయం సాధించారు. సామాజికవర్గం కోటాలో వెల్లంపల్లి శ్రీనివాస్ కు మంత్రి పదవి దక్కింది.అయితే వచ్చే మంత్రి వర్గ విస్తరణలో వెల్లంపల్లి శ్రీనివాస్ పదవి ఊడిపోవడం ఖాయమంటున్నారు. ఆయనకు ఇప్పటికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. కీలమైన దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న వెల్లంపల్లి శ్రీనివాస్ పై దుర్గగుడి లోజరిగిన అవినీతి ఆరోపణలు పదవిని దూరం చేస్తాయంటున్నారు. అంతేకాదు ఆయన మంత్రిగా ఉన్న సమయంలోనే దేవాలయాల్లో దాడులు, విగ్రహాల ధ్వంసం వంటివి జరగడం కూడా వైసీపీ అధినేత సీరియస్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది.ఇక అవినీతి ఒక్కటే వెల్లంపల్లి శ్రీనివాస్ ను మంత్రి పదవి నుంచి తొలగించడానికి ప్రధాన కారణమయ్యే అవకాశం లేదు. కృష్ణా జిల్లాలో సీ?నియర్ నేతలు ఎంతో మంది ఉన్నారు. తొలి నుంచి జగన్ ను నమ్ముకుని పార్టీ కోసం పనిచేసిన వారున్నారు. వారంతా రెండో విడత మంత్రివర్గ విస్తరణపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే కృష్ణా జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నారు. కొడాలి నాని, పేర్ని నానితో పాటు వెల్లంపల్లి శ్రీనివాస్ కు మంత్రివర్గంలో జగన్ చోటు కల్పించారు.అయితే ఈసారి ఎక్కువ మంది సీనియర్ నేతలు మంత్రిపదవిపై ఆశలు పెట్టుకున్నారు. కొలుసు పార్థసారధి, జోగి రమేష్, సామినేని ఉదయభాను వంటి నేతలు తమకు ఈసారి మంత్రి పదవి ఖాయమని భావిస్తున్నారు. ఈ ముగ్గురిలో ఇద్దరిని జగన్ మంత్రివర్గం నుంచి తప్పించడం ఖాయమని ప్రచారం జరుగుతుంది. కొడాలి నాని, పేర్ని నాని విషయంలో కొంత జగన్ ఆలోచించినా, వెల్లంపల్లి శ్రీనివాన్ విషయంలో మాత్రం స్పేర్ చేయరంటున్నారు.

# సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులుగా గంట్ల శ్రీనుబాబు

## ఉత్తర్వులు విడుదల చేసిన ప్రభుత్వం

విశాఖపట్నం జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి...వైజాగ్ జర్నలిస్ట్ ల ఫోరమ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు కు అపురూపమైన గౌరవం దక్కింది.. ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్య దైవం.. భక్తకోటి ఇల వేల్పు ఐన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్య భక్తుడు గా ఉన్న శ్రీనుబాబు కి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించింది..ఈ మేరకు సింహాచలం...సింహాద్రి నాధుడు దేవస్థానం కు ప్రత్యేకఆహ్వానితులుగా నియమించడం జరిగింది..ఈ మేరకు ప్రభుత్వం తాజాగా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది, ఇందుకు సంబందించిన జీవో ను విడుదల చేసింది.., ,, ఇప్పటివరకు సింహాచలం దేవస్థానం చందనోత్సవ కమిటీ సభ్యులుగా,,శ్రీనుబాబు పలుమార్లు సేవలు అందించారు..ఇక అప్పన్న సోదరి శ్రీ పైడితల్లమ్మ ఉత్సవ కమిటీ సభ్యునిగా..మరో సోదరి శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ గౌరవ అధ్యక్షులుగా.. శ్రీనుబాబు సేవలందిస్తూ వస్తున్నారు.,అంతే కాకుండా సింహాచలం దేవస్థానం భక్తుడు గా..దాతగా తన వంతు విరాళాలు పలు సందర్భాల్లో అందజేస్తూ వచ్చారు..అన్న దానం పథకంకి 5 లక్షల రూపాయలు..బంగారు సంపెంగలు పథకంకి...స్వర్ణ తులసీదళాల పథకానికి శ్రీనుబాబు తన వంతు సుమారు 4.48 లక్షలు విరాళం అందజేశారు..స్వామి వారి స్వర్ణ అలంకరణ కోసం 27 కేజీ ల ఇత్తడి కవచము అందచేశారు..జర్నలిస్ట్ సంఘం నేతగా ఉన్న శ్రీనుబాబుకు ఈ పదవి కేటాయించటం పట్ల,,పలువురు హర్షము కేటాయించారు..తన సేవలు గుర్తించి ఈ పదవి ని కేటాయించిన ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి..రాజ్య సభ సభ్యులు విజయ్ సాయిరెడ్డి..మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు..ఎంపీలు..శాసన సభ్యులు..ఇతర నాయకులు కు శ్రీనుబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సాయంలో నవీన్ ముందు

భువనేశ్వర్, మే 8, (న్యూస్ పల్స్)డిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఎప్పుడూ సేవలో ముందుంటారు. ఆయన రాజకీయాలను ఎన్నికల సమయంలో మాత్రమే పట్టించుకుంటారు. మిగిలిన సమయాన్ని అంతా ప్రజా సేవకే వినియోగిస్తారు. అందుకే నవీన్ పట్నాయక్ ఐదు దఫాలుగా ఒడిశా ముఖ్యమంత్రిగా విజయం సాధిస్తుంటారు. కష్టసమయాల్లో తమను ఆదుకుంటారన్న నమ్మకమే నవీన్ పట్నాయక్ ను రాజకీయంగా నిలబెడుతుందనడంలో సందేహం లేదు.నవీన్ పట్నాయక్ ఎప్పుడూ రాష్ట్ర రాజకీయాలకే పరిమితమవుతారు. దేశ రాజకీయాల జోలికి పోరు. కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు నెరుపుతూనే రాష్ట్ర అవసరాలను పూర్తయ్యేలా నవీన్ పట్నాయక్ వ్యవహరిస్తారు. అది యూపీఏ కావచ్చు. ఎన్డీఏ కావచ్చు. ఆయనకు రాజకీయంగా శత్రువుల కంటే మిత్రులే ఎక్కువ. అందుకే సుదీర్ఘ కాలం నుంచి నవీన్ పట్నాయక్ ఒడిశా రాష్ట్రాన్ని ఏలుతూ వస్తున్నారు.దేశమంతా కరోనా తో అల్లాడి పోతుంది. ఒడిశాలో సయితం కేసులు భారీగానే వస్తున్నాయి. రాష్ట్రంలో కోవిడ్ నియంత్రణకు చర్యలు తీసుకుంటూనే నవీన్ పట్నాయక్ దేశ అవసరాలను కూడా తీర్చడానికి ముందుకు వచ్చారు. ప్రధానంగా ప్రస్తుతం దేశంలో ఆక్సిజన్ కొరత తీవ్రంగా ఉంది. అనేక మంది ఆక్సిజన్ అందక ప్రాణాలు వదులుతున్నారు. ఈనేపథ్యంలో నవీన్ పట్నాయక్ స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడి ఇతర రాష్ట్రాలకు ఆక్సిజన్ సరఫరా చేసేందుకు ముందుకు వచ్చారు.ఒడిశాలో జాజ్ పూర్ టాటా స్టీల్ ప్లాంగ్, అనుగుల్ లోని జిందాల్, భూషణ్, ఇడ్కో వంటి సంస్థల ద్వారా ఆక్సిజన్ ఉత్పత్తి జరుగుతుంది. ఈ సంస్థల్లో ఆక్సిజన్ ఉత్పత్తిని పెంచాలని నవీన్ పట్నాయక్ ఆదేశించారు. ఆక్సిజన్ కొరత ఉన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, బీహార్, మహారాష్ట్రలకు ఒడిశా నుంచి ఆక్సిజన్ ను సరఫరా చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేందుకు నవీన్ పట్నాయక్ ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. విమానాలు, రోడ్డుమార్గాల ద్వారా తరలిస్తున్నారు. ఆక్సిజన్ రవాణాను ఎవరూ అడ్డుకోకుండా పోలీసులు గ్రీన్ కారిడార్ ను కూడా ఏర్పాటు చేశారు. దీంతో నవీన్ పట్నాయక్ పై దేశ వ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# తండ్రి మృతదేహాన్ని వదిలేసిన కుమారుడు

విజయవాడ కరోనా కోరల్లో చిక్కి ప్రాణాలు కోల్పోతున్న వారి అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఎవరూ ముందుకు రాని సంఘటనలు చూస్తూనే ఉన్నాం. అయితే, కన్నతండ్రి కోవిడ్ తో కాకుండా అనారోగ్యంతో చనిపోయాడని తెలిసినా, వచ్చి తలకొరివి పెట్టేందుకు ఒక కొడుకు నిరాకరించాడు, దీంతో అనాధ శవం గా అంత్యక్రియలు పూర్తి చేశారు. కృష్ణాజిల్లా చిన్న తాడినాడ యవరంపాడు కు చెందిన రాంబాబు తీవ్ర అనారోగ్యం పాలయ్యాడు. దివ్యాంగుడు అల్లుడు నరసింహారావు మోటార్ సైకిల్ పై కూర్చోబెట్టుకుని వైద్యం నిమిత్తం పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువస్తుండగానే రాంబాబు మోటార్ సైకిల్ పైన మృతిచెందాడు. తరువాత ఆకివీడు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు పరిశీలించి మృతిచెందాడని నిర్ధారించారు. వెంటనే కరోనా పరీక్ష చేయగా నెగిటివ్ రావడంతో మృతుడు కుమారుడు కు ఫోన్ చేసి తండ్రి చనిపోయిన సమాచారం అందించారు. ప్రస్తుతం తాను ఊర్లో లేను మీరే కానిచేయండి అంటూ ఆ కొడుకు సమాధానం ఇచ్చాడు, దీంతో సిబ్బంది అవాక్కయ్యారు, చిన్న తాడినాడ సర్పంచ్ కు సమాచారం అందించగా కార్యదర్శి ,సచివాలయ ఉద్యోగులను పంపి మృతదేహాన్ని తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.

# ఢమాల్..ఢమాల్..

## హోటల్స్ పై కరోనా




హైదరాబాద్, మే 8, (న్యూస్ పల్స్)లాక్‌డౌన్, వైరస్ ప్రభావంతో పడిలేచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న హోటల్ ఇండస్ట్రీపై సెకండ్‌వేవ్ మళ్లీ పంజా విసిరింది. రాష్ట్రంలో రాత్రిపూట కర్ఫ్యూ ఆంక్షలతో హోటల్ బిజినెస్ 25%, ఫుడ్ ఆన్‌లైన్ బిజినెస్ 20 శాతానికి మించిలేదు. ఇప్పటికే పెట్టుబడులు భారం మారాయి. విద్యుత్ బిల్లులు, నిర్వహణ ఖర్చులు తలకుమిం చిన భారంగా తయారయ్యాయి. ఐదు నక్షత్రాలు, మూడు నక్షత్రాల హోటళ్లు, రెస్టారెంట్లు ఆక్యుపెన్సీ పూర్తిగా పడిపోయి సంక్షోభంలో కూరుకుపోయాయి. ఏడాది కాలంగా హోటళ్ల రంగాన్ని కరోనా కకావికలం చేస్తోందని పలువురు హోటల్, రెస్టారెంట్ల నిర్వాహకులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సాధారణ సదుపాయాలతో రెస్టారెంట్ నిర్వహించాలంటే కనీసం రూ.15 లక్షల నుంచి రూ.30 లక్షల పెట్టుబడి అవసరం. బిజినెస్ నడవకపోయినా అద్దె, విద్యుత్ చార్జీలు, వర్కర్ల జీతభత్యాలు చెల్లించాల్సిందే. నెలకు కనీసం రూ.లక్ష నుంచి రెండు లక్షల అద్దె ఉంటుంది. ఒక్కో రెస్టారెంట్‌లో వంట మాస్టర్లు మొదలు క్లీనర్లు, బేరర్ల వరకు సగటున 20 నుంచి 30 మంది పనిచేస్తారు. వారందరికీ జీతాలతోపాటు అదే హోటల్‌లో 3 పూటలా తిండి పెట్టా ల్సి ఉంటుంది. వంటశాలలో గ్రైండర్లు, హీటర్లు, గ్రీజర్లు, రెస్టారెంట్‌లో ఏసీలు, ఫ్యాన్ల వినియోగానికి విద్యుత్ చార్జీలు కమర్షియల్ టారిఫ్ కింద చెల్లించాలి. ఇవి పెద్ద మొత్తంలోనే ఉంటాయి. కరోనాకు ముందు ప్రతినిత్యం రూమ్ ఆక్యుపెన్సీ సగటు 60 నుంచి 80% వరకు ఉండేది. లాక్‌డౌన్ అనంతరం కొన్ని కార్పొరేట్ రెస్టారెంట్‌ల పరిస్థితి కొంత మెరుగ్గా కనిపించినా... మిగిలిన రెస్టారెంట్ల బిజినెస్ అంతంత మాత్రంగా తయారైంది. దీంతో నగరంలోని పేరొందిన హోటళ్లు, రెస్టారెంట్లు మూతపడ్డాయి. హోటళ్లలో ఫుడ్, బేవరేజెస్ అమ్మకాలు, ఈవెంట్స్ నిర్వహణ దెబ్బతినడంతో ఆదాయం 73% నుంచి 20 శాతానికి పడిపోయింది. మధ్య తరగతి హోటళ్లలో సైతం నగరానికి వచ్చి నవారు బస చేసేందుకు సుముఖత చూపకపోవడంతో ఆక్యుపెన్సీ 20 శాతానికి మించలేదు. ప్రతిరోజూ రూ.50 కోట్ల నుంచి 70 కోట్ల వరకు వ్యాపారం సాగేది. గతేడాది లాక్‌డౌన్‌తో జీరోకు చేరి, తిరిగి అన్‌లాక్ అనంతరం బిజినెస్ నెమ్మదిగా రూ.5 కోట్ల నుంచి 40 కోట్లకు చేరింది. ఇప్పుడు సగానికిపైగా పడిపోతున్నట్లు తెలుస్తోంది. గ్రేటర్ హైదరాబాద్‌లో స్టార్, మధ్య తరహా హోట ళ్లు 1500లకుపైగా, చిన్న హోటల్స్, లాడ్జీలు 3,500 వరకు ఉంటాయన్నది అంచనా. నగరంలోని పెద్ద హోటళ్లు, రెస్టారెంట్లకు బల్క్ బుకింగ్స్ ద్వారానే ఆదాయం సమకూరుతోంది. అంతర్జాతీయ సదస్సులు, సెమినార్లు, వేడుకలు, పార్టీలు, ఫంక్షన్లు, సినిమా షూటింగ్స్ వీటికి ప్రధాన ఆదాయవనరులు. ఆయా హోటళ్ల గదులు, ఆహార పదార్థాలకు బల్క్ బుకింగ్ పద్ధతిలో ఆర్డర్లు ఉండేవి. ఐటీ రంగ నిపుణుల విడిదితోపాటు కొత్తగా పెట్టుబడులు, కంపెనీలను విస్తరించాలనుకునేవారు, సమావేశాల కోసం ఢిల్లీ, ముంబై వంటి నగరాల నుంచి వచ్చేవారితో హోటళ్లకు భారీగా ఆదాయం సమకూరేది. ఒకప్పుడు అడ్వాన్స్ బుకింగ్స్ కోసం పోటీపడే పర్పిస్థితి కోవిడ్ అనంతరం కరువైంది. ఇప్పుడు 40% నుంచి 5%కి పడిపోయింది. మామూలుగానైతే రాత్రి పూటనే ఫుడ్‌కోర్టుల వ్యాపారం కొనసాగుతుంది. కర్ఫ్యూతో ఫుడ్‌కోర్టు లు త్వరగా మూసివేయక తప్పడంలేదు. ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్లు తగ్గుముఖం పట్టాయి. దినసరి ఫుడ్ డెలివరీ ఆర్డర్లు 50 శాతానికి పడిపోగా, ఉపాధి సరిగా లేక డెలివరీ బాయ్స్‌కు ఆదాయం క్షీణిస్తోంది. హోటల్ రంగం ద్వారా ప్రభుత్వానికి వచ్చే జీఎస్టీ పడిపోయింది. సాధారణ రోజుల్లో ఒక్కో రెస్టారెంట్ ద్వారా నెలకు రూ.లక్ష నుంచి రూ.4 లక్షలు వరకు ప్రభుత్వ ఖజానాకు చేరుతుంది. రాష్ట్రం మొత్తం మీద జీఎస్టీ రూపంలో వచ్చే రాబడిలో గ్రేటర్ హైదరాబాద్ వాటా 70 శాతానికిపైగా ఉంటుంది. 2020?21 సంవత్సరంలో మొదటి త్రైమాసికంలో రాబడి శూన్యం. రెండో, మూడో త్రైమాసికంలో అది 20 నుంచి 40 శాతం మించలేదు. చివరి త్రైమాసికం భారీగానే రాబడి వచ్చింది. తాజాగా సెకండ్‌వేవ్‌తో తిరిగి బిజినెస్ తగ్గి రాబడి పడిపోయే పరిస్థితి కనిపిస్తోంది.నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, స్టార్ హోటళ్ల చెఫ్‌లు, కుక్‌లు, హెల్ప ర్లు, సప్లయర్లుగా 90 వేలపైనే పనిచేస్తున్నట్లు కార్మిక శాఖ అధికార గణాంకాలు చెబుతున్నాయి. వీరిలో 80% అస్సాం, మణిపూర్, ఒడిశా, బిహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, మేఘాలయ రాష్ట్రాలకు చెందినవారే. లాక్‌డౌన్ వల్ల 90%పైగా కార్మికులు సొంత రాష్ట్రాలకు వెళ్లిపోయి అన్‌లాక్ అనంతరం 45% మంది తిరిగి వచ్చినట్లు తెలుస్తోంది. కరోనా సెకండ్ వేవ్‌తో హోటల్ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వేలాది కుటుంబాలు ఉపాధి లేక రోడ్డునపడే పరిస్థితి కనిపిస్తోంది.

# కోవిడ్ కట్టడిలో ప్రభుత్వ వైఫల్యంపై నిరసన

విశాఖ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం రెండవ విడత కరోనా కట్టడిలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంపై నిరసనగా శనివారం వాడపాలెంలోని స్వగృహంలో రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ఆక్సిజన్ మరియు రెమిడిసివర్ ఇంజక్షన్ కొరత వల్ల కరోనా బాధితుల సంఖ్య మరియు మృతుల సంఖ్య రోజురోజుకి అధికం పెరుగుతోందన్నారు. సీయం ప్యాలస్ కే పరిమితం అయ్యారు అని ప్రాణాలు కాపాడు అంటూ భాధితుల ఆర్తనాదాలు ఆయనకు విన పడటం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆక్సిజన్ బెడ్సు కొరతతో కరోనా పేషంట్లు అల్లాడుతున్నారు. ఆక్సిజన్ ఇవ్వలేని వారికి అధికారం ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. తాయిలాలుతో ప్రజలను మభ్యపెడుతున్నారు. టీకాలు మీద ముందు శ్రద్ధ పెట్టండి. మంత్రులు. ఎమ్మెల్యేలు మాటలు కట్టి పెట్టి చేతలలో చూపండి. ప్రకటనలు ఆపి పడకలు పెంచండి. వాయువు ఇవ్వండి, ఆయువు కాపాడండి మందులు అందించండని కోరారు. టీకాలు వైసీపీ నేతలకే కాకుండా ప్రజలందరికీ టీకాలు అందించాలని డిమాండ్ చేశారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పీఠాధిపతి కన్నుమూత

కడప కడప జిల్లాలోని కందిమల్లయ్య పల్లె లోని శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠానికి చెందిన పీఠాధిపతియే కాక వీరబ్రహ్మేంద్ర స్వామి మఠానికి చెందిన 7వ తరానికి వారసుడైన శ్రీ వీరభోగ వసంతరాయల వెంకటేశ్వర స్వామి శనివారం మధ్యాహ్నం శివైక్యం చెందినట్లు మఠం వర్గాలు తెలియజేశాయి.ఈ సందర్భంగా మఠం సభ్యులు మాట్లాడుతూ స్వామి వారు ఎంతో హుందాగా చలాకీగా భక్తులతో గడిపేవారని, కాలజ్ఞాన విషయంలో ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని తెలియజేసే వారని భక్తులు ఆయన సేవలను కొనియాడారు.వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం యొక్క అభివృద్ధికి తన సహాయ శక్తుల కృషి చేశారని భక్తులు తెలియజేశారు. ఆదివారం రోజున స్వామి యొక్క అంతిమ సంస్కారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు మఠం వర్గాలు తెలియజేశాయి.

# కొర్ర లో మాస్కులు పంపిణీ

విశాఖపట్నం కరోన విజృంభిస్తున్న నేపద్యంలో భాగంగా ప్రతి ఒక్కరు బాగుండాలని కోరుతూ హుమెన్ రైట్స్ క్రైమ్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిటీ సభ్యురాలు కే కృష్ణ కుమారి సొంతంగా మా స్కులు కొర్ర గ్రామ గిరిజనులకు శనివారము మాస్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా కారణంగా మృత్యువాత పడుతున్నారని దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండండి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి కరోనా నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అనుమానంతో భార్యను హతమార్చిన భర్త

కడప భార్యను కత్తితో అతి దారుణంగా నరికి చంపాడు ఓ భర్త.కడప జిల్లా బద్వేల్ పట్టణం సుందరయ్యనగర్లో ఈ దారుణం జరిగింది. కడప పట్టణంలోని తిలక్ నగర్ చెందిన హరి మంజుల అనే యువతిని గత ఏడు నెలల కిందట వివాహం చేసుకున్నాడు.గత కొంతకాలంగా భార్య నడవడికపై భర్త హరి తరచూ గొడవపడేవాడు.రెండు రోజుల కిందట కడప నుండి వచ్చి బద్వేల్ పట్టణంలోని సుందరయ్యనగర్లో ఓ ఇంటిని బాడుగకు తీసుకుని కాపురం పెట్టారు ఈ దంపతులు.రాత్రి భార్యాభర్తలు గొడవ పడ్డట్టుగా తెలుస్తోంది. హరి కత్తి తీసుకుని విచక్షణ కోల్పోయి అతిదారుణంగా మంజుల ను పొడిచి చంపాడు.భార్య మృతదేహం పక్కన పడుకుని సెల్ఫీ కూడా దిగాడు.ప్రస్తుతం హంతకుడు హరి పోలీసుల అదుపులో ఉన్నాడు.

# రోజుకు ఒక బంక్ ప్రత్యక్షం

## చూసి చూడనట్లు మునిసిపల్ అధికారులు

ఎమ్మిగనూరు ఎమ్మిగనూరు పట్టణంలో రోజు రోజుకి ఒక బంక్ మునిసిపల్ అధికారులు లేఔట్ లేకుండా విచ్చలవిడిగా అక్రమంగా నిర్మిస్తున్న బంక్ లు రహదారులకు కనిపించకుండా బంకులు అడ్డంగా మారింది అని కాలనీ వాసులు వాపోతున్నారు.ముఖ్యంగా సంజీవయ్య నగర్,లక్ష్మీ పేట లలో ఎక్కువగా అక్రమ వ్యాపారం కొరకు బంకులు వేసుకుంటున్నారు అని కాలనీ వాసులు ఆవేదన చెందుతున్నారు.సామాన్యులు ఒక వ్యాపారం కొరకు ఆఫీస్ చుట్టూ తిరిగిన పర్మిషన్ ఇవ్వరు వీళ్లకు ఎలా బంక్ వేసుకుంటున్నారు అని జనాలు నోరు ఎలబెడుతున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి వీటిని తొలగించాలని కాలనీ వాసులు అధికారులను వేడుకున్నారు

# ఆర్టీపీపీలో విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం

కడప కడప జిల్లా ఆర్టీపీపీలో విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. ఆర్టీపీపీలో బొగ్గు నిల్వలు లేకపోవడంతో పూర్తిగా ఉత్పత్తిని నిలిపివేసినట్లు ఆర్టిపిపి సిఈ అధికారి వెల్లడించారు. మొత్తం ఆర్టీపీపీలోని 6 యూనిట్లు 1650 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కలిగి ఉన్న సామర్థ్యం ఉందన్నారు. బొగ్గు నిల్వలు జీరో స్థాయికి చేరడం తో జెన్కో నుంచి ఆదేశాలు రావడం తో ఉత్పత్తి నిలిపేసినట్లు స్పష్టం చేశారు...

# మతిస్థిమితం లేని వృద్ధ మహిళలను కాపాడిన పోలీసులు

చిత్తూరు రేణిగుంట మండలం అత్తురు గ్రామంలో నీ సుబ్బమ్మ (80) అనే వృద్ధ మహిళ కాల కృత్యల కోసం పొలం వద్దకు వస్తున్న క్రమంలో కాలు జారీ వ్యవసాయ బావిలో పడిపోయింది. సుమారు ఐదు గంటల పాటు నీటిలోనే పైపుని పట్టుకొని వుండటంతో అటుగా వెళుతున్న వారు ఆమె కేకలను గమనించి కుటుంబసభ్యులకు , గాజుల మండ్యం పోలీసులకు సమాచారం అందించారు.

# ఏపీలో అంతర్ జిల్లా సర్వీసులే

విజయవాడ, మే 8, ( విభారె) ఏపీలో కర్ఫ్యూ ప్రభావం ఆర్టీసీ బస్సు సర్వీసులపై కనిపిస్తోంది. ముఖ్యంగా అంతర్రాష్ట్ర సర్వీసులను పూర్తిగా నిలిపివేసింది. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకే అనుమతి ఉండటంతో ఆర్టీసీ సర్వీసులను భారీగా తగ్గించింది. కేవలం 30 శాతం సర్వీసులనే కొనసాగిస్తోంది. వీటిలో కూడా గరిష్టంగా 50 శాతం మంది ప్రయాణికులనే అనుమతిస్తోంది. జనాలు కూడా ప్రయాణాలను తగ్గించారు. బస్సుల్లో 50 శాతం ఆక్యుపెన్సీ కూడా ఉండటం లేదు. దీంతో ఆర్టీసీ ఆదాయానికి భారీగా గండి పడనుంది.అంతర్రాష్ట్ర సర్వీసులు, లోకల్ సర్వీసులకు బ్రేకులు పడినా పార్సిల్ సర్వీసుల్ని మాత్రం ఆర్టీసీ కొనసాగిస్తోంది. కర్ఫ్యూ పరిస్థితుల్లోనూ పార్సిల్ సర్వీసులు నిరంతరాయంగా కొనసాగేలా ఆర్టీసీ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. అందుకోసం డెడికేటెడ్ కారిడార్ కింద రాష్ట్రంలోని అన్ని జిల్లాలతోపాటు హైదరాబాద్‌ను అనుసంధానిస్తూ రోజుకు 9 ప్రత్యేక పార్సిల్ సర్వీసులను నిర్వహిస్తోంది. గుంటూరు?విశాఖపట్నం, అనంతపురం?విజయవాడ, తిరుపతి?విజయవాడ మధ్య రెండేసి పార్సిల్ సర్వీసులు నిర్వహిస్తోంది. రోజూ అటు వైపు నుంచి ఒక బస్సు.. ఇటువైపు నుంచి ఒక బస్సు నడుస్తుంది.రాజమండ్రి?హైదరాబాద్, గుంటూరు?విజయవాడ?హైదరాబాద్, తిరుపతి?అనంతపురం మధ్య ఒక్కో పార్సిల్ సర్వీసు నిర్వహిస్తున్నారు. విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు పార్సిళ్లను ప్రయాణికుల బస్సుల్లో ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల్లోపు చేరవేస్తున్నారు. అలాగే రాష్ట్రంలో అన్ని జిల్లాలతోపాటు హైదరాబాద్‌ను అనుసంధా నిస్తూ పార్సిల్ సేవలు అందిస్తున్నారు. ఇది కొంత ఊరట అని చెప్పాలి.

# చంద్రబాబుకు నోటీసులు

కర్నూలు, మే 8, ( విభారె) )తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుపై చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. కర్నూలు నుంచి కరోనా ఔ 440 ఐ వైరస్ ప్రబలిందని చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలపై ఫిర్యాదు అందిందని, దీనిపై కేసు నమోదు చేశామని జిల్లా ఎస్పీ డాక్టర్ ఫకీరప్ప వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఫకీరప్ప మీడియాతో మాట్లాడుతూ.. ఈ వ్యవహారంలో చంద్రబాబుకు నోటీసులు ఇస్తామని వెల్లడించారు. ఆదివారం చంద్రబాబుకు నోటీసు ఇచ్చి 7 రోజుల్లోపు హాజరు కావాలని కోరుతామని స్పష్టం చేశారు. అలాగే ఈ వ్యవహారంపై శాస్త్రీయంగా దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చంద్రబాబు అరెస్టుపై దర్యాప్తు అధికారి తగిన నిర్ణయం తీసుకుంటారని ఎస్పీ డా.ఫక్కీరప్ప పేర్కొన్నారు.కాగా, చంద్రబాబు నాయుడుపై కర్నూలులో క్రిమినల్ కేసు నమోదైన విషయం తెలిసిందే. కర్నూలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ న్యాయవాది సుబ్బయ్య అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కర్నూలు జిల్లా పోలీసులు వెల్లడించారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబునాయుడు కరోనాపై చేస్తున్న దుష్ప్రచారం వల్లే కర్నూలులో సామాన్య జనం భయాందోళనకు గురవుతున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.కర్నూలు నుంచే కరోనా ఔ 440 ఐ వైరస్ ప్రబలిందన్న చంద్రబాబు

వ్యాఖ్యలతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని సుబ్బయ్య ఆరోపించారు. న్యాయవాది సుబ్బయ్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కర్నూలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. చంద్రబాబు నాయుడుపై అతీ.ఔనీ. 80/2021 ప్రకారం.. ఐపీసీ 155, 505(1)(బి)(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. చంద్రబాబుపై 2005 ప్రకృతి వైపరీత్యాల చట్టంలోని సెక్షన్ 4 కింద నాన్‌బెయిల్ కేసు నమోదు చేశామని కర్నూలు పోలీసులు తెలిపారు.

# భారీగా మద్యం గుట్టురట్టు

కర్నలూ, మే 8, (న్యూస్ పల్స్)కర్నూలు సమీపంలో భారీగా కర్ణాటక మద్యం దొరికింది. పంచలింగాల చెక్‌పోస్టు దగ్గర ాఇః అధికారులు తనిఖీలు చేపట్టారు. మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ నంబర్‌తో కారు తెలంగాణ వైపు నుంచి కర్నూలు వైపు దూసుకొచ్చింది.. అనుమానంతో వెంటనే అధికారులు అప్రమత్తమై ఆపారు. కారులో ఉన్న ఇద్దరిని ప్రశ్నించగా.. తెలుగులో సమాధానం ఇవ్వటంతో అనుమానం పెరిగింది. కారును తనిఖీ చేయగా అందులో 38 కేసుల మద్యం ప్యాకెట్లు బయటపడ్డాయి. వారంతా తప్పించుకునే ప్రయత్నం చేశారు. నిందితులు వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డిపల్లెకు బోయ పాపయ్య, బోయ ఎల్లప్పగా గుర్తించారు. రాయచూరు నుంచి మద్యం తీసుకొస్తున్నామని చెప్పారు.మహారాష్ట్ర కారులో మద్యం అక్రమ రవాణా చేస్తే పోలీసులు కనిపెట్టలేరనే ఉద్దేశంతో నిందితులు తెలివిగా ఈ కారును రూ.67 వేలకు హైదరాబాద్‌లో కొనుగోలు చేసినట్లు చెప్పారు. గతంలో పలుమార్లు మద్యం అక్రమ రవాణాకు పాల్పడి ఉంటారని ాఇఃఅధికారులు అనుమానిస్తున్నారు. కారు, మద్యం సీజ్ చేసి నిందితులను అరెస్ట్ చేసి కర్నూలు తాలుకా అర్బన్ పోలీసుస్టేషన్‌లో అప్పగించారు

# కరోనా మహమ్మారిని చూసి భయపడకండి. పాజిటివ్ గా ఉండటానికి ఇలా చేయండి..




పాజిటివిటి అనేది పర్వతాలను కూడా కదిలించగలదు. మనుగడ కథలు మనం సానుకూలంగా ఉండాల్సిన అవసరం ఉందని బోధిస్తాయి - అది భయంకరమైన కోవిడ్ మహమ్మారి కావచ్చు లేదా వరదలు కావచ్చు. ఈ కఠినమైన సమయాల్లో మీరు ఈత కొట్టి దాని నుండి భయటపడటానికి మార్గాలను తెలుసుకోవాలి. అంతే తప్ప కొన్ని విపత్కర పరిస్థితులకు భయపడకూడదు. భయం, ఆందోళన మరియు ఒత్తిడి అనేది గ్రహించిన లేదా నిజంగా భయపడటం అనేది సాధారణ ప్రతిస్పందనలు, మరియు కొన్ని సమయాల్లో మనం అనిశ్చితి లేదా తెలియని పరిస్థితులను ఎదుర్కొంటున్నాము. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కోవిడ్ సెకండ్ వేవ్ తో ప్రజలంతా చాలా భయాలకు గురి అవుతూ మానసిక సంక్షోభం ఎదుర్కొంటున్నట్లు మనం చూస్తున్నాం. %జూం×ణ%-19 మహమ్మారి నేపథ్యంలో ప్రజలు భయాన్ని అనుభవిస్తుండటం సాధారణమైనది మరియు అర్థవంతమైనదని అంగీకరించాలి. మొట్టమొదటిసారిగా 2019 డిసెంబర్ చివరలో వుహాన్ (చైనా) లో ఉదవించినప్పుడు, అది ఇలా ప్రపంచం మొత్తం విస్తరిస్తుందని ఎవరూ ఊహించలేదు. ఊహించని విధంగానే చాపకింద నీరులా కోవిడ్ 2020లో ప్రపంచంలోని ఇతర దేశాలకు, ప్రాంతాలకు వ్యాప్తించడం ప్రారంభమైంది, అయితే ఈ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా వ్యాపించడంతో త్వరగా దాన్ని అంతమొందించే దిశగా అడుగులు వేస్తున్నారు. కానీ అది ఎటు నుంచి వస్తుందో, ఎలా వస్తుందో తెలియక కట్టడి చేయలేకపోతున్నారు. 2020 లో లాక్డౌన్లు మరియు మరణాల వార్తలు చాలానే వచ్చాయి. %జూం×ణ%-19 వంటి మహమ్మారిలో వైరస్ సంక్రమిస్తుందనే భయంతో పాటు, మన దైనందిన జీవితంలో గణనీయమైన మార్పులు వైరస్ వ్యాప్తిని తగ్గించడానికి మరియు మందగించే ప్రయత్నాలకు మద్దతుగా మన కదలికలు పరిమితం చేయబడ్డాయి. ప్రస్తుతం మనం 2021 మధ్యలో చేరుకుంటున్నాము, కాని జీవితం ఇంకా సాధారణ స్థితికి రాలేదు. ఇంటి నుండి పని చేయడం, తాత్కాలిక నిరుద్యోగం, పిల్లల ఇంటి విద్య, మరియు ఇతర కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సహోద్యోగులతో సంబంధం లేకపోవడం వంటి కొత్త వాస్తవాలను ఎదుర్కొంటున్న ఇవన్నీ గతంలో ఉన్న సానుకూల ద ృక్పథాన్ని రద్దు చేస్తున్నాయి. అలా కాకుండా మీరున్న ఈ కష్ట పరిస్థితిలో కూడా పాజిటివ్ గా ఉండటానికి ఇక్కడ కొన్ని చిట్కాలు ఉన్నాయి. గుర్తుంచుకోండి, మీరు ఒంటరిగా లేరని: గుర్తుంచుకోండి, మీరు ఒంటరిగా లేరని: ఇది మీ గురించి కాదు, మీ తప్పు అని తెలుసుకొని అంగీకరించే సమయం ఇది. మీలాగే అదే పడవలో మిలియన్ల మంది ఇతరులు ఉన్నారు. మనమందరం కలిసి దీని ద్వారా బయటపడాలి. ఇది ఎప్పటికీ అలాగే ఉండదని గుర్తుంచుకోండి. ఇది ఎప్పటికీ అలాగే ఉండదని గుర్తుంచుకోండి. చాలా మంది జీవితాల్లో కొత్తదనం, పాతదనం అనేది ఉంటుంది. గతం ఎప్పటికీ అలాగే ఉండదు, ఖచ్చితంగా మంచి కాలం తిరిగి వస్తుందన్న విషయం మీరు గుర్తుంచుకోవాలి. అందుకు తగిన విధంగా ప్రభుత సూచనలు పాటించాలి . గత కొన్ని నెలలుగా మీరు శారీరక , మానసిక , భావోద్వేగా మరియు ప్రయాణాలను వంటి ఎన్నో సవాళ్ళను ఎదుర్కొన్నారన్న విషయం గుర్తుంచుకోండి. అందంగా నిద్ర పొందండి: అందంగా నిద్ర పొందండి: గతంలో మీ నిద్ర సమయాన్ని గుర్తు చేసుకోండి. మీరు ఇంటి నుండి మరియు / లేదా హోం క్వారెంటైన్ లో ఉండి పని చేస్తున్నా, మీరు ప్రయాణ సమయాన్ని కొంతవరకు లేదా పూర్తిగా తగ్గించుకున్నారన్న విషయం గుర్తుంచుకోండి. మీరు అలారం బ్రేక్ చేసి పనులకు పరిగెత్తే మీ గడియారాన్ని విశ్రాంతి తీసుకోమని చెప్పి మంచిగా మీ దినచర్యను ప్రారంభించడానికి ముందు తగినంత నిద్ర పొందడానికి సమయం ఆసన్నమైంది. నేర్చుకోవడం ఆపవద్దు: నేర్చుకోవడం ఆపవద్దు: కోవిడ్ మహమ్మారి ప్రారంభమైనప్పుడు, అనేక ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలు వారాల పాటు కోర్సును ఆన్‌లైన్‌లో ఉచితంగా అందిస్తున్నాయి. బహుశా వారు ఇప్పుడు కొంత మొత్తాన్ని వసూలు చేస్తున్నారు. మీరు ఎల్లప్పుడూ కోరుకునే మీకు ఇష్టమైన వాటిని నేర్చుకోవడానికి ఆ తరగతిలో ప్రవేశించండి. లేదా మీకు కొన్ని కంప్యూటర్ గేమ్స్ నేర్పమని మీ పిల్లలను అడగండి. మీ పిల్లల నుండి మీరు చిన్నపిల్లలై మీకు నచ్చిన గేమ్స్, థియరీస్, క్లాసెస్ నేర్చుకోండి. ఆన్‌లైన్‌లో క్రొత్త భాషను నేర్చుకోండి, యూట్యూబ్ వీడియోలను ఎలా తయారు చేయాలో తెలుసుకోండి..., ఆన్‌లైన్‌లో యోగా సెషన్ల గురించి ఎలా? ధ్యానం చేయడం నేర్చుకోండి: ఒక నెలకి రూ. 1,800,000 ఎలా సంపాదిస్తున్నానో చూడండి! ధ్యానం చేయడం నేర్చుకోండి: ధ్యాన సాధన మనకు ఎక్కువ కాలం, ప్రశాంతంగా, ఆరోగ్యకరమైన జీవితాలను గడపడానికి సహాయపడుతుందని శాస్త్రీయ అధ్యయనాలు రుజువు చేశాయి. ఆన్‌లైన్‌లో అనేక ఎంపికలు మరియు శైలులు అందుబాటులో ఉన్నాయి. ఇంట్లో నిశ్శబ్ద మరియు సంతోషకరమైన ప్రదేశం కనుగొని అక్కడ కూర్చొని ఈ నైపుణ్యాన్ని నేర్చుకోండి.

# కరోనా వ్యాక్సిన్ మొదటి డోసు తీసుకున్న టీమిండియా బ్యాట్స్‌మెన్

ముంబై: టీమిండియా టెస్ట్ జట్టు వైస్‌కెప్టెన్ అజింక్య రహానే కరోనా టీకా తీసుకున్నాడు. తన సతీమణి రాధికతో కలిసి ముంబైలోని కరోనా వ్యాక్సిన్ కేంద్రంలో వ్యాక్సిన్ మొదటి డోసు వేయించుకున్నాడు. 'నేను, నా భార్య రాధిక ధోపవ్కర్ ఇవాళ వ్యాక్సిన్ మొదటి డోసు తీసుకున్నాం. మేము కేవలం మా కోసమే కాకుండా, మా చుట్టు ఉన్నవారి కోసం టీకా వేయించుకున్నాం. అర్హులైన ప్రతిఒక్కరు రిజి(స్టేషన్ చేసుకుని వ్యాక్సిన్ తీకోవాలని కోరుతున్నానువ అని ఇన్‌స్టాగ్రాంలో పోస్టు చేశాడు.



ఈ వారం ప్రారంభంలో టీమిడియా ఓపెనెర్ శిఖర్ ధావన్ కూడా కరోనా వ్యాక్సిన్ మొదటి డోసు తీసుకున్నారు. ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ తీసుకోవాలని, అది కరోనా జయించడానికి సహాయపడుతుందని కోరాడు. ఈ ఇద్దరు ప్లేయర్లు భాతర జట్టులోనే కాకుండా ఐపీఎల్ ఢిల్లీ జట్టులో సభ్యులు కావడం విశేషం.

# అత్యధిక టీఆర్పీ సాధించిన టాప్ 10 తెలుగు సినిమాలు..!



వెండితెరపై విజయవంతమైన సినిమాలు చాలా వరకు బుల్లితెరపై కూడా సత్తా చాటుతుంటాయి. కొన్నిసార్లు థియేటర్స్ లో ప్రభావం చూపించని సినిమాలు కూడా స్మాల్ (స్కీన్ పై విశేష ఆదరణ తెచ్చుకొని మంచి టీఆర్పీ సాధిస్తుంటాయి. టాలీవుడ్ లో ఇప్పటి వరకు బుల్లితెర ప్రేక్షకులను అలరించిన అత్యధిక టీఆర్పీ రేటింగ్స్ అందుకున్న సినిమాల జాబితా ఒక్కసారి పరిశీలిద్దాం!స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ హీరో త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ꠸అల వైకుంఠపురంలో꠸ సినిమా సూపర్ హిట్ అవడమే కాకుండా టీవీల్లో కూడా విశేష స్పందన తెచ్చుకుంది. టాలీవుడ్ చరిత్రలోనే అత్యధికంగా 29.4 టీఆర్పీ నమోదు చేసి రికార్డ్ సృష్టించింది. అయితే ఈ సినిమా రెండోసారి ప్రదర్శించినప్పుడు అతి తక్కువ టీఆర్పీ తెచ్చుకోవడం గమనార్హం.సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన బ్లాక్ బస్టర్ మూవీ ꠸సరిలేరు నీకెవ్వరు꠸ బుల్లితెర పై కూడా సత్తా చాటింది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం జెమినీ టీవీలో ప్రదర్శించబడి 23.4 టీఆర్పీ రేటింగ్ పాయింట్స్ సాధించి రెండో స్థానంలో నిలిచింది. అయితే రెండోసారి మూడో సారి టెలికాస్ట్ లో కూడా హయ్యెస్ట్ టీఆర్పీని రాబట్టి సంచలనం సృష్టించింది. యంగ్ రెబల్ స్టార్ హీరోగా దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కించిన విజువల్ వండర్ ꠸బాహుబలి 2꠸ 22.7 టీఆర్పీ రేటింగ్ తో మూడో ప్లేస్ లో నిలిచింది. మహేష్ బాబు - కొరటాల శివ కాంబినేషన్ లో వచ్చిన యాక్షన్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ꠸శ్రీమంతుడు꠸ 22.54 టీఆర్పీ తో నాలుగో స్థానంలో ఉంది. అల్లు అర్జున్ హీరోగా హరీష్ శంకర్ తీసిన ꠸డీజే-దువ్వాడ జగన్నాథం꠸ సినిమా 21.7 రేటింగ్ తో తర్వాతి ప్లేస్ లో నిలిచింది.రాజమౌళి - ప్రభాస్ కాంబోలో తెరకెక్కిన ꠸బాహుబలి꠸ సినిమా 21.54 రేటింగ్ తో ఆరో ప్లేస్ లో ఉంది. ఇక శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన రొమాంటిక్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ꠸ఫిదా꠸ 21.31 టీఆర్పీ రేటింగ్ సాధించి ఏడో స్థానం దక్కించుకుంది. విజయ్ దేవరకొండ - పరశురామ్ కాంబినేషన్లో వచ్చిన ꠸గీత గోవిందం꠸ సినిమా 20.80 రేటింగ్ తో తర్వాత స్థానంలో ఉంది.యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ తెరకెక్కించిన ꠸జనతా గ్యారేజ్꠸ సినిమా 20.69 రేటింగ్ తో హవా చూపించింది. అలానే కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో నాగ్ అశ్విన్ రూపొందించిన సావిత్రి బయోపిక్ ꠸మహానటి꠸ కి 20.21 టీఆర్పీ రేటింగ్ వచ్చింది. ఇక మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన బ్లాక్ బస్టర్ ꠸రంగస్థలం꠸ మూవీ 19.5 టీఆర్పీ తెచ్చుకుంది. మరి రాబోయే రోజుల్లో బుల్లితెర పై మంచి టీఆర్పీ తెచ్చుకొని వీటి ప్లేస్ లోకి ఏయే సినిమాలు వస్తాయో చూడాలి.

# లెహంగా అందాలతో మన్నారా మనసులు దోచుకుంటోందిగా..!



టాలీవుడ్ ఇండస్ట్రీలో కుర్రభామలు ఎంతమంది ఉన్నా గ్లామర్ ఒలికించే సుందరాంగులకు ఆ క్రేజే వేరు. అలాంటి టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చి ఇప్పుడిప్పుడే బాలీవుడ్ వైపు అడుగులు వేస్తోంది మన్నారా చోప్రా. ఈ హర్యానా వయ్యారి 22ఏళ్ల వయసులోనే ꠸ప్రేమ గీమా జాంతా నై꠸ అనే సినిమాతో తెలుగులో అడుగుపెట్టింది. ఆ సినిమా పెద్దగా క్లిక్ అవ్వకపోయే సరికి అమ్మడు అదే ఏడాది జిద్(2014) అనే సినిమాతో బాలీవుడ్ లో అరంగేట్రం చేసింది. ఫస్ట్ సినిమాతోనే అమ్మడు ఓ రేంజిలో స్కిన్ షో చేయడంతో పాటు ఘాటు ముద్దు సన్నివేశాలలో.. రొమాన్స్ సీన్స్ అదరగొట్టి సూపర్ క్రేజ్ దక్కించుకుంది. జిద్ మూవీ మన్నారాకు హిందీలో ఫస్ట్ అండ్ లాస్ట్ మూవీ. ఆ సినిమా అనంతరం వెంటనే మళ్లీ తెలుగులో వరుసగా సినిమాలు చేసింది.జక్కన్న - తిక్క - రోగ్ సినిమాలలో లీడ్ రోల్స్ పోషించింది. కానీ ఏ సినిమా కూడా మన్నారాకు పెద్దగా గుర్తింపు తీసుకురాలేదు. ఇప్పటికి మన్నారా కెరీర్ పరంగా సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తోంది. అలాగే నటిగా తనను తాను ప్రూవ్ చేసుకునేందుకు (స్టాంగ్ గా ప్రయత్నిస్తుంది. అన్నట్లు ఈ వయ్యారి తిక్క - రోగ్ సినిమాలకు బెస్ట్ యా(క్టెస్ గా స్పెషల్ జ్యూరీ అవార్డులు కూడా అందుకుంది. అయితే సినిమాలతో పాటు సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టీవ్ ఈ సుందరి. గ్లోబల్ బ్యూటీ ప్రియాంకచోప్రా కజిన్ గా ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. కానీ తనకంటూ ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. తాజాగా అమ్మడు ఓ ట్రెడిషనల్ పిక్ షేర్ చేసింది. ఆ ఫోటోలో మన్నారాను అంత పద్ధతిగా చూస్తే ఎవరైనా ఫిదా అయిపోవాల్సిందే. ఎందుకంటే లెహంగాలో వయ్యారి సోయగాలు క్లియర్ గా బయటపెట్టింది. కానీ అందమైన ఆభరణాలు అమ్మడి అందాన్ని రెట్టింపు చేస్తున్నాయి. ప్రస్తుతం మన్నారా ఫోటో ఇన్‌స్టాగ్రామ్ లో హల్చల్ చేస్తోంది.

## ఆర్.ఆర్.ఆర్꠸ లో ఎన్టీఆర్ పాత్రపై ధీమాగా ఉన్న ఫ్యాన్స్..!




టాలీవుడ్ లో పెద్ద కాంపౌండ్ లైన మెగా - నందమూరి ఫ్యామిలీలకు చెందిన ఇద్దరు స్టార్ హీరోలు కలిసి ఒక మల్టీస్టారర్ చేస్తారని కలలో కూడా ఎవరూ ఊహించి ఉండరు. కానీ అసాధ్యం అనుకున్న దాన్ని యంగ్ టైగర్ ఎన్టీఆర్ - మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కలిసి సుసాధ్యం చేశారు. వీరిద్దరూ కలిసి ప్రస్తుతం ꠸ఆర్.ఆర్.ఆర్꠸ అనే భారీ పాన్ ఇండియా మూవీ చేస్తున్నారు. అయితే నందమూరి - మెగా హీరోలను కలిపిన క్రెడిట్ మాత్రం దర్శకధీరుడు రాజమౌళికి దక్కుతుంది. ఇందులో కొమురం భీమ్ పాత్రలో తారక్ నటిస్తుండగా.. అల్లూరి సీతారామరాజు పాత్రలో చరణ్ నటిస్తున్నాడు. చరిత్రలో కలవని ఇద్దరు విప్లవవీరులు కలిసి పోరాడితే ఎలా ఉంటుంది.. వారి మధ్య ఫ్రెండ్ షిప్ నేపథ్యంలో ఫిక్షనల్ పీరియాడికల్ మూవీగా ꠸ఆర్.ఆర్.ఆర్꠸ రూపొందుతోంది. అయితే ఈ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచి కూడా ఇద్దరిలో ఎవరికి ఎక్కువ (స్కీన్ స్పేస్ లభిస్తుంది? ఎవరికి ఎక్కువ ప్రాముఖ్యత ఉంటుంది? అనే దానిపై ఫ్యాన్స్ మధ్య చర్చ జరుగుతూనే ఉంది.రాజమౌళి ఇప్పటి వరకు వదిలిన ప్రమోషనల్ కంటెంట్ లో ఎన్టీఆర్ - చరణ్ ఇద్దరికీ ఈక్వెల్ ఇంపార్టెన్స్ ఇస్తూ వస్తున్నాడు. తారక్ వాయిస్ తో చరణ్ ఇంట్రో.. చరణ్ వాయిస్ తో తారక్ ఇంట్రో చూపించి బ్యాలన్స్ చేశాడు. అయితే ꠸రామరాజు ఫర్ భీమ్꠸ వీడియో ఇప్పటికే 50 మిలియన్లకు పైగా వ్యూస్ తో రికార్డ్స్ క్రియేట్ చేయడంతో ఎన్టీఆర్ అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు కోవిడ్ సెకండ్ వేవ్ నేపథ్యంలో ప్రజలను జాగ్రత్తగా ఉండమని చెబుతూ ꠸ఆర్.ఆర్.ఆర్꠸ టీమ్ ఓ వీడియో విడుదల చేసింది. ఇందులో అజయ్ దేవ్గన్ మినహా ఎన్టీఆర్ - చరణ్ - అలియా భట్ వారి మాతృభాషలో కాకుండా ఇతర భాషలలో మాట్లాడటం విశేషం.

# బాలకృష్ణ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ లో మీనా?



ఒక వైపున బాలకృష్ణ కథనాయకుడిగా బోయపాటి శ్రీను ꠸అఖండ꠸ సినిమా చేస్తున్నాడు. మరో వైపున బాలకృష్ణ తదుపరి సినిమాకి సంబంధించిన సన్నాహాలు చకచకా జరిగిపోతున్నాయి. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఈ సినిమా రూపొందనుంది. కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందనుందని గోపీచంద్ మలినేని చెప్పిన దగ్గర నుంచి అంచనాలు ఒక రేంజ్ లో పెరిగిపోతున్నాయి. ఇంతవరకూ తెరపై చూసినవాటికి భిన్నంగా ఈ సినిమాలో యాక్షన్ సీన్స్ ఉంటాయని అంటున్నారు. బాలకృష్ణ బర్త్ డే సందర్భంగా జూన్ 10న ఈ సినిమాను లాంచ్ చేయనున్నారని టాక్.ఇక ఈ సినిమాలో కథానాయికలు ఎవరనే విషయంపై చాలామంది పేర్లు వినిపిస్తున్నాయి. తాజాగా తెరపైకి శ్రుతి హాసన్ పేరు వచ్చింది. ꠸బలుపు꠸ .. ꠸క్రాక్꠸ సెంటిమెంట్ కారణంగా గోపీచంద్ మలినేని శ్రుతి హాసన్ ను ఒప్పించే పనిలో ఉన్నాడని అంటున్నారు. ఒకవేళ శ్రుతి డేట్స్ కుదరకపోతే నభా నటేశ్ ను రంగంలోకి దింపాలనే ఆలోచన కూడా చేస్తున్నారట. ఇక ఈ సినిమాలో బాలకృష్ణ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ ఒకటి ఇంట్రెస్టింగ్ గా ఉంటుందట. ఆ ఎపిసోడ్ లో ఆయన సరసన మీనా కనిపించనుందని చెప్పుకుంటున్నారు.గతంలో బాలకృష్ణ - మీనా జోడీగా తెరపై బాగానే సందడి చేసింది. మళ్లీ ఇప్పుడు ఈ ఇద్దరూ తెరపై కలిసి కనిపించే అవకాశం ఉందని అంటున్నారు. ఈ సినిమాలోని బాలకృష్ణ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ ఫ్యాక్షన్ నేపథ్యంలో నడుస్తుందట. అప్పుడు ఆయన భార్య పాత్రలో మీనా కనిపించనుందని చెబుతున్నారు. ఇటీవల కాలంలో మీనా తెలుగు .. తమిళ .. మలయాళ సినిమాల్లో ముఖ్యమైన పాత్రలను చేసుకుంటూ వస్తోంది. బాలకృష్ణ సినిమాలో ఆమె ఎంపిక నిజమైతే ꠸దృశ్యం 2꠸ తరువాత చేసే సినిమా ఇదే అవుతుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**